# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 4, ఫిబ్రవరి, 2023 16 పేజీలు


## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ గోడౌన్ తనిఖీచేసిన కలెక్టర్



2లో..

# ముదురుపాకాన మున్సిపల్ రాజకీయం



2 లో..

అవిశ్వాసం దిశగా అసమ్మతి కౌన్సిలర్లు

అవిశ్వాస తీర్మానానికి మద్దతిచ్చిన కాంగ్రెస్

30మంది కౌన్సిలర్లలో 19మంది తిరుగుబాటు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ మునిసిపాలిటీలో రాజకీయ సంక్షోభం ముదిరిపాకాన పండింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్‌పై 19మంది కౌన్సిలర్లు అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ శుక్రవారం సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ని కలిసి వినతిపత్రం అందచేశారు. కలెక్టర్ శివలింగయ్య కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్‌కు అందచేసినట్లు అసమ్మతి కౌన్సిలర్లు తెలిపారు. వెంటనే అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా వినతిలో పేర్కొన్నట్లు వెల్లడించారు. అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టేందుకు 16మంది సభ్యులతో కూడిన కోరం అవసరం కాగా, 11మంది అధికార పార్టీ అసమ్మతి కౌన్సిలర్లకు 8మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్దతు ప్రకటిస్తూ అదనపు కలెక్టర్‌కు అందచేసిన వినతిలో సంతకాలు కూడా చేయడం గమనార్హం.

# పుట్టింట పండుగ



16లో..

బయ్యక్కపేటలో సమ్మక్కగుడిలో పూజలు

దేవుడి గుట్ట నుండి వనం గుడిలో ప్రతిష్ట

గద్దెకు చేరిక సమ్మక్క.. మొక్కులు చెల్లించిన భక్తులు

# అంతా నా ఇష్టం..

తహశీల్ కార్యాలయంలో అక్రమ లీలలేలా..?

రికార్డుల్లో లేనివి ఉన్నట్లు నమోదు..

సృష్టికర్త నాయబ్ తహశీల్దార్‌నేనని ఆరోపణలు..!


యేండ్లు గడుస్తున్న కానీ ఇక్కడే తిష్ట..

కింది స్థాయి సిబ్బందితో బేరసారాలు..

కలెక్టర్ సారు జరా దృష్టి సారించండి..!

మల్హార్‌రావు, ప్రభాతవార్త

నకిలీ పట్టా పాసు పుస్తకాలు, రికార్డులు సృష్టించి లేనివి ఉన్నట్లు ఉన్నవి లేనట్లు రికార్డుల్లో నమోదు చేసి ఒక్కో పనికి ఒక్కో రేటుతో హస్త లాఘువం ప్రదర్శిస్తున్నట్లు మండలకేంద్రమైన తాడిచర్లలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూములు లేని వారికి ఉన్నట్లు నకిలీ పాసుపుస్తకాలు, 1బీలు, అంతిమ పట్టాలు, అసైన్డ్ భూములకు డమ్మి ప్రోసిడింగ్‌ల తయారీతో సైలెంట్‌గా పనులు చేస్తూ తన కింది స్థాయి సిబ్బందితో పైసా వసూలు చేయిస్తున్నట్లు తెలుస్తోంది.



2 లో..

## రాజన్న బిడ్డగా వస్తున్న...

# రాజన్న పాలన అందిస్తా : షర్మిల





2 లో..

వరంగల్, ప్రభాతవార్త, ప్రతినిధి:

తెలంగాణ ప్రజలను మాయమాటలతో మోసం చేసే కేసీఆర్‌ను గద్దె దింపుతామని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల పిలుపునిచ్చారు. రాజన్న బిడ్డగా వస్తున్న రాజన్న పాలన అందిస్తానన్నారు. ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆమె నెక్కొండ మండల కేంద్రం నుండి తన 225వ రోజు యాత్రను ప్రారంభించారు. నెక్కొండ నుండి సాయిరెడ్డి పల్లి మీదుగా పర్వతగిరి మండలంలోకి ప్రవేశించింది. సాయిరెడ్డిపల్లిలో ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

భారీ బందోబస్తు కల్పించిన వరంగల్ పోలీసులు

మంత్రి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌పై ఘాటైన వ్యాఖ్యలు

# అంతా నా ఇష్టం...

(మొదటి పేజీ తరువాయి..)


గత ఐదు సంవత్సరాల పైబడి నుండి బదిలీ లేకుండా ఇక్కడే తిష్ట వేసినా నాయబ్ తహశీల్దార్ కనుసన్నల్లోనే ఈతతంగమంత నడుపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గంతలో బదిలీపై వెళ్లిన అధికారులతో రికార్డులు సృష్టించి మోకాపై భూములు ఉన్నవారు లేఇ వారు అంటూ తేడా లేకుండా నకిలీ హక్కు పత్రాలు, అంతిమ పట్టాలు తయారు చేసి అక్రమాలకు పాల్పడి లక్షలు గడిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని కొందరూ రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి నకిలీ పాసుపుస్తకాలు తయారు చేసి నిబంధనల మేరకు రికార్డులు సరి చేసుకొని భూస్వామ్లకు పాల్పడుతున్నారు. ఈవ్యవహారం వెనుక అనేక ఏండ్లుగా బదిలీ లేకుండా ఇక్కడే తిష్ట వేసిన నియాబ్ తాసీల్దార్‌తో పాటు గిర్దావర్‌లు ప్రధాన పాత్ర పోషించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**అతని కనుసన్నల్లోనే అంతా..?**

**విచారిస్తేనే నిజాల గుట్టు రట్టు...!**

కార్యాలయ నిర్వాహణ నుండి మొదలుకొని రెవెన్యూ భూరికార్డుల తారుమారు నుంచి మెయింటనెన్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించిన అనేక ఇతరత్రా అధికారాలు తనే స్వయంగా పర్యవేక్షిస్తూ అజామాయిషీ చలాయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు కార్యాలయంకు వచ్చే ప్రతి ఒక్కరితో దురుసుగా ప్రవర్తించిన సంగటనలు కూడా కోకొల్లలుగా ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. రెవెన్యూ రికార్డులు మార్పులు చేర్పుల్లో అనేక అక్రమాలల్లో హస్త లాఘవం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున వస్తున్న నాయబ్ తహశీల్దార్‌ను ఉన్నతాధికారులు ఎందుకు బదిలీ చేయడం లేదని సర్వత్రా మండల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# ముదురుపాకాన మున్సిపల్ రాజకీయం

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో జనగామ మునిసిపాలిటీ పరిధిలో 30మంది కౌన్సిలర్లలో 19మంది అసంతృప్తిని వ్యక్తం చేయడంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ఖాయంగానే కనిపిస్తుండటం గమనార్హం. గత వారం రోజులుగా 11మంది అధికార పార్టీ కౌనిసిలర్లు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పిలుపుతో చర్చలు కూడా సాగించారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీలతో సంతృప్తి పడని కౌన్సిలర్లు గురువారం మధ్యాహ్నమే కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయత్నించి చివరల్లో విరమించుకున్నారు. ఐతే శుక్రవారం అంతా అనుకున్నట్లుగానే కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయత్నించినా అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్‌కు వినతిని అందచేశారు. మొత్తంగా కౌన్సిలర్ల తిరుగుబావుటా జనగామ నియోజకవర్గ రాజకీయాల్లో సంచలనంగా మారింది. అవిశ్వాసం ప్రతిపాదన లెటర్‌ను కలెక్టర్‌కు అందచేసిన వెంటనే నాకు చైర్మన్ సీటు కావాలి, నాకు వైస్ చైర్మన్ సీటు కావాలని అసమ్మతి కౌన్సిలర్లు మాటామంతి చేసుకోవడంతోపాటు మహిళా కౌన్సిలర్లను మరో మహిళ కౌన్సిలర్ తన కారులో తీసుకెళ్లడంతో అవిశ్వాసం తీర్మాణం చివరి వరకు నెగ్గుతుందా లేదా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# సిలబస్ త్వరగా పూర్తి చేయాలి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సిలబస్ తొందరగా పూర్తి కావాలని, పూర్తి చేయనివారు వెంటనే పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ పాఠశాలకు సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఇన్చార్జి ఆర్సిఓ డేవిడ్‌రాజు అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ నుండి పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ కళాశాలల యొక్క ప్రిన్సిపాల్‌లతో ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలల్లో సబ్జెక్టు పూర్తి స్థాయిలో కవర్ చేయాలని, పాఠశాలలకు సరఫరా అవుతున్న వస్తువుల నాణ్యత పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలని ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లలకు తప్పనిసరిగా సిఈఓ కళాశాలలో అందరూ ఎంట్రెన్స్ రాసేలా చూడాలని, ఈనెల 17వ తేదీనాటికి 100% పూర్తి చేయాలని అన్నారు. పాఠశాల, కళాశాలకు సామాన్లు సరఫరా చేసేలా చూసుకోవాల ని, అలాగే జీసిసి ద్వారా సప్లై చేసే వస్తువులకు బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించడం జరిగిందని, జీసిసి ద్వారా ఏమైనా వస్తువులు సరఫరా కాకపోతే బయట నుంచి కొనుగోలు చేసి విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలల్లో పనికిరాని స్క్రాప్‌ను అమ్మిన తర్వాత వాటి నుంచి వచ్చే నిధులు పాఠశాలకు సంబంధించిన చిన్నపాటి మరమత్తులు ఉంటే సంబంధిత ఇంజనీర్లతో మెజర్మెంట్ వేయించి వేయించుకోవాలని, దానికి సంబంధించిన సర్టిఫికెట్ తీసుకుని ప్రతిపాదన పంపా లని అన్నారు. కళాశాల, పాఠశాలలకు విద్యార్థులకు ఉపయోగపడే పలు రకాల పుస్తకాలు కొనుగోలు కొరకు రూ.1,00,00 ఐటీడీఏ పీఓ ఆదేశాలతో ఇవ్వడం జరిగిందని, సంబంధిత ప్రిన్సిపాల్ పుస్తకాలు కొనుగోలు చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని, డిగ్రీ కళాశాలలో జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాసిన విద్యార్థుల యొక్క మార్కుల సీటు తర్వగా పంపించాలని, ప్రిన్సిపాల్‌లందరూ స్థానికంగా ఉండి విధులు నిర్వ హించాలని, తప్పనిసరిగా విద్యార్థులకు క్లాసులు క్రమం తప్పకుండా తీసు కుని పరీక్షల్లో మంచి రిజల్ట్ వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

## రాజన్న బిడ్డగా వస్తున్న... రాజన్న పాలన అందిస్తా షర్మిల



గత తొమ్మిదేళ్లగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె విమర్శించారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను కట్టుకున్నారని ఆమె తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్ని గ్రామాలలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఏర్పాటుచేసిందో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. ఋణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వాన్ని ఏమి చేయాలో మీరే చెప్పాలన్నారు. బంగారు తెలంగాణలో కేసీఆర్ కుటుంబం బంగారుమయమైందని ఎద్దేవా చేశారు. కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్న కేసీఆర్ తెలంగాణ ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టారని చెప్పారు. స్కూటర్ నుండి హెలికాప్టర్ స్థాయికి ఎదిగిన కేసీఆర్‌కు రాష్ట్రం బంగారు కుండగా మారిందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన పథకాల ఫలాలు ప్రతి గ్రామంలో ఉన్నాయని ఆయన బిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే రాజన్న పాలనను అందిస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా సాయిరెడ్డిపల్లిలో ఆమెకు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి హారతులు ఇచ్చారు.

**మంత్రి ఇలాకలో అభివృద్ధి శూన్యం**

**ఆరూరి రమేష్‌పై ఘాటైన వ్యాఖ్యలు**

రాష్ట్ర మంత్రి సొంత మండలమైన పర్వతగిరి అభివృద్ధిలో శూన్యమన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు సొంత మండల కేంద్రంలో కనీసం ఇంటర్ విద్యార్థులకు జూనియర్ కళాశాల లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. 24 గంటల ఆసుపత్రి లేదు. పంచాయితీ రాజ్ శాఖామంత్రి సొంత మండలంలోని పంచాయితీల అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. మంత్రిగా ఉండి ఖాళీ సీసాలతో గ్రామ పంచాయితీలు నడుపుకోవాలని సూచించడం అవమానకరమన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన వైఎస్ఆర్ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అని పిలుపునిచ్చారు. పోడుభూములకు పట్టాలివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వంపై రైతాంగం తిరగబడుతుందని హెచ్చరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేస్తున్న భూకబ్జాలకు అంతు లేకుండా పోయిందన్నారు. అవినీతికి మారుపేరుగా ఎమ్మెల్యే నారాయణ అని ఓ పత్రికలో చదివానని చెప్పారు. తనకు ఎదురు తిరిగిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్న వ్యక్తికి ప్రజలు తగిన రీతిలో సమాధానం చెప్పాలన్నారు. గుట్టలను మాయం చేస్తున్న ఎమ్మెల్యేను గుట్టుచప్పుడు కాకుండా ఇంటికి పంపిద్దామన్నారు.

# ప్రజావసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పనితీరు

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3**

ప్రజావసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పని చేస్తుందని నూతన టెక్నాలజీతో ప్రజల రక్షణే లక్ష్యంగా ప్రజా సేవకులుగా కట్టుబడి ఉన్నామని ఖమ్మం పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ అన్నారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సిసి కెమెరాల ప్రాధాన్యతపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రజావసరాలకు అనుగుణంగా పోలీసు కార్యాలయ భవనాలను తీర్చిదిద్దుతున్నా మన్నారు. మెరుగైన సమాజం కోసం నేను సైతం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగస్వామ్యమై సిసి కెమెరాలు ఏర్పాటుచేసు కునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావటం అభినందనీయమన్నారు. ఖమ్మం పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిని సారించిందని ఇందులో బాగంగా జిల్లా వ్యాప్తంగా కెమెరాలతో నిఘా నీడలోకి తీసుకొచ్చే క్రమంలో కారేపల్లి నుండే ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. 24 గంటలు నిర్విరామంగా పనిచేసే ఒక సిసి కెమెరా 100 మంది కానిస్టేబుళ్లతో సమానమన్నారు. 5 కిమీ పరిధిలో రహదారి మార్గంలో ఏం జరిగినా దాని వివరాలు గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఫిబ్రవరి నుండి మిగతా మూడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుం దన్నారు. తమ స్ట్రక్చర్ సర్వేలో మరొక ప్రధానాంశం కారేపల్లి జంక్షన్‌లో ఉన్న విజువల్స్ లైవ్ ఖమ్మం కమీషనరేట్‌లో కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌లో చూసే విధంగా టెక్నాలజీ ఇంటర్‌నెట్ ద్వారా అక్కడికి షిఫ్ట్ చేస్తారన్నారు. ఇదేవిధానంతో హైదరాబాద్‌లోని కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం అయ్యే విదంగా రూపొందించటం జరుగుతుందన్నారు. 2014 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 కొత్త ఇంటిగ్రేటెడ్ కొత్త కలెక్టరేట్ కార్యాలయాలు, ఎస్‌పి పోలీసుస్టేషన్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇక్కడ ప్రజా అవసరాలను గుర్తించి మంజూరి కాకపోయినా పాత





భవనాన్ని మరమ్మత్తులుచేయించి సర్కిల్ కార్యాలయం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ ఆరిఫ్ అలీఖాన్, ఎస్ ఐ పి రామారావులు, నూతనంగా సిఐ కార్యాలయాన్ని తీర్చిదిద్దటం అభినందనీ యమని కొనియాడారు. మీ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తుల కదలికలు, అసాంఘీక కార్యకలాపాలు గుర్తించడానికి సిసి కెమెరాలు ఎంతగానో సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసిపి బస్వారెడ్డి, కారేపల్లి సిఐ ఆరీఫ్ అలీఖాన్, ఎస్ఐ రామారావు, ఎంపిపి మాలోత్ శకుంతల పాల్గొన్నారు.

## శిక్షణలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**భద్రాచలం, ప్రభాతవార్త :**

నిరుద్యోగులైన గిరిజన విద్యార్థులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి వారి యొక్క జీవనాన్ని పెంపొందించుకోవడానికి ఇక్కడ ఇస్తున్న శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని ఈ శిక్షణలను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని పీఎంఆర్సి భవనంలో ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్‌లు పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి మెయిన్స్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనరల్ వారి ఆదేశానుసారం, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రత్యేక శ్రద్ధతో నిరుద్యోగులైన గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించి ప్రతి ఒక్కరు ఉద్యోగాలు సంపాదించుకునే విధంగా నిష్ణాతులైన ఫ్యాకల్టను నియమించి, మెయిన్స్ ఉచిత శిక్షణను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దాదాపు 300 మంది ఈ శిక్షణ తీసుకుంటున్నందున 60 రోజులపాటు శిక్షణ ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఫ్యాకల్టీలు బోధించే అంశాలను శ్రద్ధతో విని అవగతం చేసుకోవాలని, అలాగే పిఈటిలు ఇచ్చే శిక్షణను బాధ్యతగా నేర్చుకుని పోటీ పరీక్షలను ధైర్యంగా తట్టుకుని అలాగే పరీక్షలు బాగా రాసి ప్రతి ఒక్కరూ విజయం సాధించి ఉద్యోగాలు సంపాదించి మీ యొక్క జీవితానికి బాగుపరుచుకుని మీ యొక్క తల్లిదండ్రుల, శిక్షణ ఇస్తున్న అధికారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇక్కడ ఇస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకుని ఐటిడిఏకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు పౌష్టికారమైన ఆహారంతోపాటు ఉచిత వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ వెంకటేశ్వర్‌రావు, హనుమంతు, పిఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

గత కొంత కాలంగా మతిస్థి మితం లేక వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని లెంకా లపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యు లు, పోలీసుల కథనం ప్రకారం లెంకాలపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది సంపత్(40) గత కొంత కాలంగా మతిస్థిమితం సరిగ్గా లేక గుర్తు తెలియని పురుగుల మందును వారు వ్యవసాయ భూమి వద్ద త్రాగడంతో గమణించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇలా తరలిస్తున్న తరుణంలోనే సంపత్ మృతిచెందాడు. మృతుని తండ్రి సదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం పేర్కొన్నారు.

# సర్పంచ్ ఆత్మహత్య యత్నం



### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కుమారుడు రవి

దంతాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

ప్రజలు తనపై నమ్మకంతో గత ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను చేపట్టిన బిల్లుల చెక్కులపై ఉపసర్పంచ్ భర్త సంతకాలు పెట్టకుండా వేధింపులకు గురిచేయడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ సర్పంచ్ గుగులోతు నెహ్రూనాయక్ శుక్రవారం ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే 108 ద్వారా మెరుగైన చికిత్స కోసం తొర్రూరు ఆసుపత్రికి తరలించారు. దీంతో సర్పంచ్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం బీరిశెట్టిగూడెం సర్పంచ్ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడడానికి కారణం చేసిన పనులపై ఉపసర్పంచ్ దొనికెని స్వాతి భర్త వెంకన్నతో పాటు షేక్ జాన్ పాషా, నరేందర్‌లు సంతకాలు చేయకుండా గత కొన్ని నెలలుగా అడ్డుకుంటున్నారని అందుకే మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# విద్యుత్ హైపవర్ టెన్షన్ టవర్ పై నుంచి పడి బెంగాల్‌కూలీ మృతి



పాలకుర్తి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :

విద్యుత్ హైపవర్ టవర్‌నుంచి జారీ కిందపడి పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన కూలీ మసూర్ అలీ(25) ప్రమాదశవాత్తు మృతి చెందిన ఘటన పాలకుర్తి మండలం లోని కొండాపురం గ్రామశివారులో శుక్రవారం జరిగింది. పశ్చిమబెంగాల్ రాష్ట్రం మాల్దా జిల్లా కక్రియ తాలూకా, సుతాన్‌గంజ్ కుతూబ్‌ఫుణి గ్రామానికిచెందిన మసూర్ అలీ తన తండ్రి ఫకీర్‌తో కలిసి రెండునెలలుగా కొండాపురం లో నిర్మిస్తున్న 765/400 కేవి హైపవర్ టవర్ పనులు చేస్తు న్నారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం భోజన సమయానికి కిందికి దిగుతుండగా ప్రమాదవ శాత్తు 40ఫీట్ల ఎత్తునుంచి జారీపడ్డాడు. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు రెండవ ఎస్ఐ యాకూబ్‌హుస్సేన్ తెలిపారు.

## ఆర్ఎంపీ ఇంట్లో దొంగల హల్‌చల్

### చుట్టు ప్రక్కల వారు అప్రమత్తతలో పరార్



మంగపేట జనవరి03, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురంలో దొంగలు హల్‌చల్ సృష్టించారు. రెండు రోజుల క్రితం వరంగల్‌కు కుటుంబ సభ్యులతో వెళ్ళడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం అర్ధ రాత్రి ఇంటి వెనుక నుండి వచ్చి వెనుక తలుపును పగుల గొట్టి ఇంట్లో ఉన్న వస్తువులను వెతుకుతున్న క్రమంలో ఇంట్లో ఏదో శబ్దం రావడంతో చుట్టు ప్రక్కల వారు గమనించి అరవడంతో దొంగలు పారి పోయారని చుట్టు ప్రక్కల వారు తెలిపారు. కమలాపురంలోని మేన్ రోడ్డు ప్రక్కనే ఉన్న చింతల కుమారస్వామి ఆర్ఎంపీ డాక్టర్‌గా, విలేకరిగా పని చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం వరంగల్‌కు వెళ్ళారు. గురువారం రాత్రి ఇంటిలో దొంగలు పడ్డారని సమాచారం అందించడంతో కుమారస్వామి స్థానిక పోలీసుకు సమాచారం ఇచ్చారు. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలలను పరిశీలించారు. తలుపులు పగుల గొట్టి ఇంట్లో సామానులు చల్లా చదురుగా పడేశారు. దేవుని పటాల వద్ద ఉన్న కొంత డబ్బుని, సామాన్లను ఎత్తుకెళ్ళారు. ఇంట్లో ఉన్న ల్యాప్‌టాప్‌ను ఎత్తుకెళ్ళుతూ దారిలో పడేసి వెళ్ళినట్లు చుట్టు ప్రక్కల వారు తెలిపారు. ఇది తెలిసిన వారే చేసి ఉంటారని తెలిపారు. నిత్యం బిల్ట్ ఫ్యాక్టరీలో దొంగలు దొంగతనంగా సామాన్లను తరలిస్తున్నారు. ప్రస్తుతం బిల్ట్ ఖాళీ కావడంతో గ్రామంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు.

## అర్ధ రాత్రి కారు ప్రమాదం

### ఒకరికి తీవ్ర గాయాలు



మంగపేట ఫిబ్రవరి03, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురం నుండి ఏటూర్‌నాగారం వైపు వెళ్ళుతున్న కారు అదుపు తప్పి రోడ్డుకు ప్రక్కనే ఉన్న కల్వర్ట్‌ను ఢీ కొట్టడంతో కారు నడుపుతున్న కిరణ్‌కు తీవ్రగాయాలు కావడంతో అతన్ని 108లో ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. ఏటూర్‌నాగారంలోని వైజంక్షన్ వద్ద కారు మెకానిక్‌గా పని చేస్తున్నాడు కమలాపురం వచ్చి వెళ్ళుతున్న క్రమంలో కారు అదుపుతప్పి సబ్ స్టేషన్ దాటిన తర్వాత ఒక కల్వర్ట్‌ను ఢీ కొట్టడంతో కారులో ఉన్న కిరణ్ గాయాల పాలయ్యాడు. అతనిని ఏటూర్‌నాగారం వైద్యశాలకు తరలించారు. మద్యం సేవించి కారు నడపడం వల్లనే ఈప్రమాధం జరిగిందని అతన్ని తరలించిన వారు తెలుపుతున్నారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖి

దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తహసీల్దార్ సంపత్‌కుమార్ తనిఖీ చేశారు. మండలంలోని శుక్రవారం మైసంపల్లి ముద్దునూరు, దుగ్గొండి, గుడిమహేశ్వరం లక్ష్మీపురం, బందంపల్లి, దేశాయిపల్లి, గ్రామాలలో కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఎంత మంది ఓటర్లు ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ ఆనంద్‌కుమార్ తదితరులు ఉన్నారు.




## ఉద్యోగి మృతి పట్ల తోటి ఉద్యోగుల సంతాపం



కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ఆరోగ్యకేంద్రంలో యంపిహెచ్ఎ(యం) కాంట్రాక్ట్ ఉద్యోగిగా పని చేస్తున్న పొట్ట మధు ఆత్మహత్య చేసుకోవడం బాధకరమని కాటారం సబ్ డివిజన్, జిల్లా హెల్త్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు తెలిపారు. గత 11సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్దతిలో చాలి చాలని వేతనంతో, బడ్జెట్ ఉన్నా కానీ సమయానికి వేతనం రాక, కుటుంబాన్ని పోషించ లేక, ఆర్థిక పరిస్థితి వల్ల గురువారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కావున ఉద్యోగి మధు మృతి పట్ల సహచర ఉద్యోగులు సంతాపం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కాటారం సబ్ డివిజన్, జిల్లా హెల్త్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు కె.రాజు, టి.సమ్మయ్య, ఏ.రాజరమణయ్య, సత్యనారాయణ, రవీందర్, హేమ్‌సింగ్, సదర్‌లాల్, సుధీర్, గోపి, శ్యాంలు ఉన్నట్లు తెలిపారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ గోడౌన్ తనిఖీచేసిన కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ ఈవీఎంలను భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఈఆర్ఓస్ సిహెచ్.మధుమోహన్, కృష్ణవేణి, ఎన్నికల పర్యవేక్షకులు పి.శ్రీనివాస్, జనగామ తహసీల్దార్ రవీందర్‌తో కలిసి శుక్రవారం తనిఖీచేశారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వ సూచనల మేరకు నెలవారి సాధారణ తనిఖీల్లో భాగంగా ఈరోజు ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌లో పోలీసుభద్రత, సీసీకెమెరాలు, లైటింగ్, కావాల్సిన ఇతర రక్షణ సదుపాయాలు తదితర విషయాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని ఆయన తెలిపారు.

## మంత్రిని కలిసిన సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకలశివకుమార్



రఘునాథపల్లి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :

ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశానుసారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, రఘునాథపల్లి సర్పంచ్ పోకల శివకుమార్, మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ తోకలిసి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండలపరిధిలో ఉన్న 36గ్రామాలకు సంబంధించిన సీసీరోడ్లు మంజూరు కొరకు మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామ అభివృద్ధికి ప్రతీ గ్రామానికి రూ.10లక్షల నిధులను సీసీరోడ్లకు మంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# కమలం కదలికలు వ్యూహాత్మకం.!

- చక్రం తిప్పుతున్న మొలుగూరి - పరకాల నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు - మద్దతు కూడా గట్టేందుకు ప్రయత్నం - బలోపేతం కోసం నేతలు వేతలు!










**పరకాల- ప్రభాతవార్త:**
ఎవరైనా సర్వే పరకాల నియోజకవర్గంలో బిజెపిని బలోపేతం చేయాలనే కృత నిశ్చయంతో ఆ పార్టీ నేతలు వ్యూహాత్మకంగా కదులుతున్నారు. చాపకింద నీరులా ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెష్ పార్టీలో ఉన్న అసంతృప్తి నేతలపై దృష్టి సారించింది. కొన్నాళ్ల క్రితమే బిజెపి లో చేరిన మాజీ శాసన సభ్యుడు మొలుగూరి బిక్షపతి రెండు ప్రతిపక్ష పార్టీలను మట్టి కల్పించాలనే శపథంతో బిజెపి విజయమే ద్యేయంగా పద్మవ్యూహం పన్నుతున్నట్లు సమాధానం. ఆయనకు తోడుగా బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జి పెసరు చందర్‌రెడ్డి, హుజురాబాద్ శాసన సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కూడా ఆయా నేతల సమీకరణలో భాగస్వాములుగా ఉండటం గమనార్హం. అంతర్గతంగా ముగ్గరు నాయకులు ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీని వీడిన ఇద్దరు నేతలు కక్ష సాధింపు దిశలో పావులు కదుపుతున్నట్లు సమా చారం. ఎన్నికల సమయం వరకు పరకాతల నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను ఉనికి లేకుండా చేయాలనే సంకల్పంతో బిజెపి బలోపేతానికి పాటు పడుతున్నట్లు తెలుస్తున్నది. ఒక ఉదాంతంలో బిక్షపతి మాట్లాడుతూ ధర్మారెడ్డి నువ్వు ఒక ఓడిపోవడం ఖాయ మంటూ తీవ్రంగా ఉద్ఘాటించడం గమనార్హం. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిన కొండ మురళిని పోలుస్తూ దుర్మార్గుగు అని అభివర్ణించడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా తాను బిజెపిలో చేరిన మూడు నెలలకే ధర్మారెడ్డికి ముచ్చమటలు పడుతు న్నాయని హాస్యంగా మాట్లాడారు. ఇప్పటికే ధర్మారెడ్డి లోపాలను ఎత్తి చూపుతూ ఆ క్యాడర్‌ను బిజెపి వైపు మళ్లించేందుకు శ్రీకారం చుట్టారు. గతంలో టిఆర్ఎస్ ఉద్యమంఓల పాల్గొన్న వారికి, జెండాలు మోపిన ఉద్యమకారులకు గుర్తింపు లేదని అలాంటి వారిని సమీక్షించే దశలో బిజెపి వ్యూహాత్మకంగా కదులుతోంది. నిరుద్యోగ భృతి, ఆసరా పింఛన్(57 సంవత్సరాలు), జాగా ఉంటే రూ. 5లక్షలని రూ.3లక్షలను కుదిరించడం లాంటి సమస్యలను తెరమీదికి తెచ్చి ప్రక్షాళన కార్యక్రమానికి పూనుకున్నట్లు విషయమవుతుంది. ఇప్పటికే పలువురు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సందిగ్ధంలో పడినట్లు సమాచారం. బిజెపి నాయకుల వ్యూహం సఫలమైతే బిఆర్ఎస్ పరిస్థితి ప్రశ్నార్థకమేనని రాజకీయ అనుభవజ్ఞులు చెబుతున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు



**పరకాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల నీరుకుళ్ల గ్రామానికి చెందిన యువ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్న నేతలు ఆ పార్టీ నియంతన పాపలన సహించలేక రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువత ముఖ్య పాత్ర పోషించాలని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు అందరు కలిసి కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు చేసే అరాచకాలు ప్రజలకు తెలియజేస్తూ కేసిఆర్‌ని గద్దె దించే వరకు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని అన్నారు. పార్టీలో సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అందరు కలిసి పరకాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు, చౌళ్లపల్లి కంచె రవి, డైరెక్టర్ జయపాల్‌రెడ్డి, పరకాల బీసీ సెల్ చైర్మన్ బయ్య తిరుపతి, మాజీ ఎంపిటిసి పరికిరాల వాసు, వార్డు సభ్యులు రవి, ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్యా కుమారస్వామి, సొసైటి డైరెక్టర్ గుండెబోయిన శ్యామ్, కుక్కల రఘుపతి, అలువాల రవి, తనువులా సందీప్, పరికిరాల కిషోర్, గుండెబోయిన బిక్షపతి, పయిరాల సుగ్రీవ్, ఆత్మకూరు యూత్ ఉపాధ్యక్షులు కాడబోయిన రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సరస్వతి ధ్యాన మందిరం ప్రారంభోత్సవం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిభ్రవరి 03:**
మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో సరస్వతి ధ్యాన మందిరంలో భ్రాహ్మనోత్మల వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. సరస్వతి మాత విగ్రహం దాత గుజరాత్ రాష్ట్ర వాస్తవ్యుడైన ఘన శ్యాం కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 50మంది విధ్యార్థులకు సరస్వతి మాత అనుగ్రహం కావడిన నోట్ బుక్స్‌ను పింపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ స్టాంప్ రిజిస్ట్రేషన్ అధికారి వేముల శ్రీనివాస్, ప్రజా గ్రంధాలయం చైర్మన్ జడ్పిటిసి వంగ రవి, స్తానిక సర్పంచ్ మాడ కొంరయ్య, గొల్లపల్లి లక్ష్మయ్య, ఎంపిటిసి బొల్లం పల్లి రమేశ్, సుద్దాల సంపత్, శిదిర శ్యాం, అయితె కిషన్, మూల శ్రీనివాస్, నటరాజ్, ప్రమోద్ రెడ్డి. వీరేశం తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వార్త



## విశ్వకర్మల ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**పరకాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
పరకాల పట్టణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పరకాల బస్టాండ్ చౌరస్తాలో మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి సూర్య చారి ఆధ్వర్యంలో ప్రధాని నరేందర్‌మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణచారి మాట్లాడుతూ అభివృద్ధికి ఆమెడ దూరంలో ఉన్న విశ్వబ్రాహ్మణ పంచవృత్తులను అనాధిగా పట్టించుకోవడం లేదని ఈ నేపథ్యంలో పార్లమెంట్ 2023-24 బడ్జెట్ సమావేశంలో ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో కేంద్రమంత్రి నిర్మిల సీతారామన్ ద్వారా ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ వికాస్ యోజన పథకం ప్రవేశపెట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ పథకంతో ఆర్థిక స్వావలంభన కలుగుతుందన్నారు. దీంతో స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి చిన్న మధ్య తరగహాలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయించి ఉపాధి కలుగుతోందన్నారు. అయితే అందులో రూ.81 కోట్లు నిధిని సమకూర్చి ఈ పథకం పరిధిలోకి మిగతా వృత్తి దారులను కూడా తీసుకురావాలని కేంద్రం యోచిస్తోందన్నారు. ఏది ఏమైనప్పటికి తరాలుగా అణగారిన విశ్వకర్మలను కేంద్రం ఆదుకోవడంతో రుణపడి ఉన్నామన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం భారత దేశ ప్రజలందరికి ఉపయోగపడే విధంగా అన్ని కులాలకు, మతాలకు సమానంగా ఉంటుందని తెలిపారు. విశ్వకర్మల అభివృద్ధి కోసం బడ్జెట్లో కేటాయించడం చాలా సంతోషకరమని విశ్వకర్మల సంఘాల తరుపున ప్రధాన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడు కొండ భాస్కరాచారి దంచనాల సత్యం, వెలకంటి శ్రీనివాస్, కోటిలింగాచారి, బిక్షపతి, రాజు, లక్ష్మణ్, చంద్రమౌళి, సూర్యప్రకాష్, సతీష్, కార్తిక్, విశ్వబ్రాహ్మణ సంఘం పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా సంఘ నాయకులు

**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 03:**
కార్మికుల కష్ట సుఖాల్లో బిఎన్ఆర్‌కెఎస్ సంఘం అండగా ఉంటూ కార్మికుల సమస్యల నుండి కాపాడుకుంటూ సంఘ నాయకత్వం సహాకారాలు అందిస్తుందని బిఎన్ఆర్‌కెఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి నర్ర నరేందర్ అన్నారు. ధమ్మన్నపేట గ్రామానికి చెందిన నూనె సైధులు ప్రమాదావాశాత్తు కాలుకు గాయం కావడంతో గత కొన్ని రోజులుగా భాదపడుతున్న అతనికి సంభంధిత ధవాఖానాలో ఆరి కాలులను లొలంగించిన విషయం తెలుసుకొని నర్ర నరేందర్ సమక్షంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాంకాళి సారయ్య, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో పర్యటించిన జెడ్పీ సీఈవో

**చుంచుపల్లి, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:** శుక్రవారం ఫ్రైడే డ్రైడేలో భాగంగా కలెక్టర్ ఆదేశానుసారం మండల ప్రత్యేక అధికారిణి, జెడ్పీ సీఈవో విద్యాలత విస్తృతంగా పర్యటించారు. మండలంలోని నందాతండా, చుంచుపల్లి తండా, బాబూక్యాంప్, వెంకటేశ్వరకాలనీ, విద్యానగర్ కాలనీ, ప్రశాంతినగర్, గరిమెళ్లపాడులోని, కొత్తగూడెం జిల్లా సెంట్రల్ నర్సరీ లక్ష మొక్కలు అంచనాలతో ప్రశాంతినగర్‌లో ఏర్పాటు చేసిన మెగా నర్సరీని సందర్శించి సూచనలు చేశారు. మండలంలోని అన్ని నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్



పూర్తి అయిన వెంటనే విత్తనాలను నాటి మొక్కలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఏపీవో రఘుపతి ఉన్నారు.




# ట్రాఫిక్ రూల్స్‌పై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆర్టీసీ డీఎం పాల్గొని పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రసన్న ,రాఘువ, నాగేష్, 50 మంది ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్, బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేయాలి

**జూలూరుపాడు, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్, బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమైక్య నాయకులు కోరారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా మాట్లాడుతూ... మండల కేంద్రంలో రెండు సంవత్సరాల నుంచి ఉద్యమం చేస్తున్నా పబ్లిక్ టాయిలెట్స్, బస్టాండ్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు మాటలతో కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో రిలే నిరాహార దీక్షలో హామీ ఇచ్చి మర్చిన ఎమ్మెల్యే రాములు నాయక్ ఇప్పటికైనా హామీలు నెరవేర్చాలని కోరారు. పగడాల అఖిల్, చాంద్‌పాషా, గుడిమెట్ల సీతయ్య, గుగులోత్ వంశీ, పసుపులేటి పవన్, డీజే నాగరాజు, ముత్తయ్య, కార్తీక్, నాగరాజు, రామకృష్ణ, హరీష్, సాంబ, శ్రీకాంత్, ప్రసాద్, గణేష్, రాజేష్, రాకేష్, సాయి, వంశీ, శ్రీకాంత్, శివ, గోపాల్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# నవోదయ ఉచిత అప్లికేషన్స్, మోడల్ పరీక్షలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:** ఐదవ తరగతి చదువుతున్న బాల బాలికలకు నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి ప్రకటన వెలువడింది. ఈ నెల 8వ తేదీ వరకు ఉచితంగా అప్లికేషన్లు, ప్రతీ రోజు సాయంత్రం 5 గంటలకు మోడల్ పరీక్షలు కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని నవత బుక్‌స్టాల్, బ్రిలియంట్ కోచింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని కే. రాజేశ్వరరావు తెలిపారు. ఆసక్తి ఉన్న పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పూర్తి వివరాలకు 9396401400 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల షెడ్యూల్ విడుదల

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:** జిల్లాలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల షెడ్యూల్ విడుదలైందని డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 11వ తేదీన ఉదయం, మద్యాహననం వేలల్లో ఎంబ్రాయిడరీ లోయర్ పరీక్షలు ఉంటాయని, టైలరింగ్, ఎంబ్రాయిడరీ హైయర్ గ్రేడ్ పరీక్షలు 12న ఉంటాయని, 13వ తేదీన మూడో పేపర్ పరీక్షలు రాయాలని చెప్పారు. అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం పరీక్షలు రాయాలని, అభ్యర్థులు తమ పరీక్ష హాల్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి : జడ్పీటీసీ



**ములకలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు పూర్తిచేసినా నేటికీ చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్యాయత్నాలతో పాటు నానా ఇబ్బందులు పడుతున్నారని జడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేసి కాలం గడుస్తున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ ప్రజాప్రతినిధులకు బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి పెండింగ్ బిల్లులతో పాటు గౌరవవేతనం నెలనెలా ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎండి.అంజుమ్, పువ్వాల హనుమంతు, నాయకులు ఎస్‌కె.ఖాదర్‌బాబా, బూరుగుపల్లి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగులో నేత్ర పరీక్షలు చేయించుకున్న పేటేటి



**ములకలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుట్టగూడెంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు శుక్రవారం కంటి పరీక్షలు చేయించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటివెలుగు

# జీవోనంబర్3ని వందశాతం రిజర్వేషన్లను అమలు చేయాలి

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:** రాజ్యాంగం 5వ షెడ్యూల్ ఏరియాలోని జీఓఎంఎస్ నంబర్ 3 ద్వారా వందశాతం రిజర్వేషన్లను అమలు జరపాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు భట్టు హుస్సేన్ నాయక్ డిమాండ్ చేశారు. మండలంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులు నివాసం కానీ, నియామకం కానీ, భములు క్రయ విక్రయాలు కానీ జరపకూడదని ఈ ఆర్టికల్ నిర్దేశిస్తుందని, అయినప్పటికీ ప్రభుత్వం ఇటీవల బదిలీలు, పదోన్నతులలో భాగంగా 5వ షెడ్యూల్‌ను ఉల్లంఘన చేస్తూ మార్గదర్శకాలు జారీ చేయడంలో షెడ్యూల్ 5లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనుల జీవన మనుగడకు ప్రశ్నార్థకం చేస్తుందని అన్నారు. 2023 బదిలీలు, పదోన్నతుల మార్గదర్శకాలలో ఆన్‌లైన్ ధరఖాస్తుల్లో ఏజెన్సు ఈ అంశాన్ని పొందుపర్చిన తర్వాతనే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం నాయక్, బానోత్ నాగరాజు నాయక్‌లు పాల్గొన్నారు.



# ఈ నెల 26న ఆరోగ్య సదస్సు



**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:** ఈ నెల 26న ఆదివారం నాడు ఆరోగ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రకృతి ప్రేమికుడు డాక్టర్ బి.కృష్ణయ్య, పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్యలు తెలిపారు. సామాన్యులకు సైతం ఆరోగ్య సూత్రాలను తెలియపర్చాలనే ఉద్దేశంతో, వ్యాధులు, సాధారణ నివారణోపాయాలపై అవగాహనను కల్పించనున్నట్లు తెలిపారు. బుధవారం మొక్కల వెంకటయ్య నర్సరీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రకృతి వైద్యంలోని ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్, కలర్ థరపీ, మాగ్నెట్ థెరపీ, చిట్కా వైద్యాలపైన సదస్సులో అవగాహనను కల్పించనున్నట్లు తెలిపారు. అల్లోపతితో పాటు ఆల్టర్నేటీవ్ వైద్య విధానాలైన ఆయుష్‌లోనే వివిధ విబాగాలకు చెందిన సీనియర్ వైద్యులు, సంబంధిత శాఖాధిపతులు, ప్రకృతి వైద్యులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మహ్మద్ ముస్తఫా, సుగుణారావు, గుండపనేని సతీష్, మొక్కల రాజశేఖర్, కమలారాణి, రాయి లక్ష్మీ, మేదర వెంకటముత్యం, శంకర్‌లు పాల్గొన్నారు.

# మోర రవిపై పీడీ యాక్టు నమోదు చేయడాన్ని ఖండించాలి

## - సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు



**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:** సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మోర రవిపై పీడీ యాక్టు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించాలని ఎన్డీ నాయకులు పిలుపుని చ్చారు. ఇఫ్టూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... జిల్లా కేంద్రంలోని ఇఫ్టూ కార్యాలయంలో ఉన్న రవిని జనవరి 8వ తేదీన అశ్వాపురం పోలీసులు అక్రమంగా, అరెస్టు చేసి రవి దగ్గర అక్రమంగరా ఆయుధం కలిగి ఉన్నాడని, ఎక్కడో దొరికినట్లుగా తప్పుడు కేసు పెట్టి ఖమ్మం జైలుకు పంపించారని, ఈ రోజు తనపై పీడీ యాక్టు నమోదు చేస్తూ చెంచల్‌గూడ జైలుకు తరలించారని, అక్రమంగా అరెస్టు చేసిన రవిపై ఇంత క్రూరమైన పద్దతి అవలంభించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సురేందర్, అవునూరి మధు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, గౌని నాగేశ్వరరావు, ఏదులాపురం గోపాలరావులు పాల్గొన్నారు.

# ప్రజలపై వేసిన విద్యుత్ భారాన్ని తగ్గించాలి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
సామాన్య ప్రజలపై ఏసిడి పేరుతో ప్రభుత్వం వేసిన అదనపు విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు కుసుంబ బాబురావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం ఆ పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య అధ్యక్షతన ఏసిడి అదనపు బిల్లులకు వ్యతిరేకంగా సబ్‌స్టేషన్ ముందు ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బాబురావు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు వచ్చే ఏప్రిల్ నుండి యూనిట్‌కు 30 పూసల చొప్పున ప్రతి నెల విద్యుత్ డిస్కాంలకు భారం ఇఆర్‌సి అనుమతి ఇస్తుందన్నారు. ఒకవైపు కరెంటు కోతలు విధిస్తూ మరోవైపు ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపడం భాదాకరమన్నారు. వ్యవసాయ రంగానికి పగటి వేల 12గంటల నిరంతర విద్యుత్‌ను అందించడంతో పాటు ఏసిడి చార్జీలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, మండల సహాయకార్యదర్శి మార్త నాగరాజు, సభ్యులు ద్రావిడ్, రాజిరెడ్డి, రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి అంగవైకల్యం బాధితులకు ట్రై సైకిళ్లు ఏర్పాటు చేయాలి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
నడవడానికి వీలు లేకుండా పూర్తిగా అంగవైకల్యంతో కూడిన వికలాంగులకు ప్రభుత్వం ట్రై సైకిళ్లను వెంటనే మంజూరి చేయాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రానికి చెందిన పోతిరెడ్డి రంజిత్ అనే పూర్తి అంగవైక్యంతో కూడిన వికలాంగుడు మంచానికే పరిమితం కాగా ఆ బాదితున్ని పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు వారి ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాల రంజిత్ 90 శాతం అంగవైక్యంలో పేదరికంతో కొట్టుమిట్టాడు తున్నారని ఇలాంటి దీనవస్థలో ఉన్న వికల ాంగుడికి ప్రభుత్వ అధికారులు గుర్తించకపోవడం బాదాకరమన్నారు. వికలాంగుల దినోత్సవాన్ని హంగు ఆర్భాటాలతో చేసే పాలకులకు కంటి ముందు కనపడే విధి వంచితుడైన రంజిత్‌ను ఆదరించడంలో విఫలం చెందడం ఆశ్చరాన్యానికి గురిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు మానవతా వాదులు ముందుకు వచ్చి ఇలాంటి దీనస్థితిలో ఉన్న పూర్తి అంగవైకల్యంతో కూడిన వికలాంగులకు ట్రై సైకిళ్లను అందించడంతో పాటు చేయూతనందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పరికి కోర్నెల్, బట్టు సాంబయ్య, బొట్ల నరేష్, మార్త నాగరాజు తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘాలను భలోపేతం చేయాలి



**దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
గ్రామాల్లో మహిళా సంఘాలను భలోపేతం చేసే విధంగా నిరంతరం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీపీఎం దయాకర్ అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో శుక్రవారం స్ఫూర్తి గ్రామైఖ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఒక నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చన్నారు. మహిళలు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందావచ్చన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సంఘంలో ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పుస్తక నిర్వాహణ క్రమం తప్పకుండా రాసుకోవాలన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. మహిళా సంఘాలను సక్రమంగా నడిపించుకునే విధంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంజి వెంకట్, స్త్రీనిధి మేనేజర్ క్రాంతి, ఏపిఎం రాజ్‌కుమార్, పిసి శ్రీలత, గడ్డం కమల, ఆడిటర్లు శివ సరస్వతి, మండల సమాఖ్య కార్యదర్శి రజిత, వీవోఏ రజిత, మహిళలు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**



**నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సిపై రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట మండల కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ వాసం రాంమూర్తికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదన్నపేట రోడ్డు ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని పది సంవత్సరాలుగా నివాసముంటున్న ప్రజలు పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని రాజుపేట శివారు 184/1 పీతినికుంట చెరువు శిఖం ప్రభుత్వ భూమి కొంత మంది ఆక్రమంగా ఆక్రమించుకొని చనుదు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే ఆర్డీవో అక్కడికి వెళ్లి భూమిని పరిశీలించి ఇది ప్రభుత్వ భూమి ఎవరైనా ఆక్రమించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అక్కడ బోర్డులను ఏర్పాటు చేశారు. అక్రమణదారులు అట్టి బోర్డులను తీసి వేసి కంపౌండ్ వాల్ నిమ్మ తోటను పెట్టడం జరుగుతున్నది అట్టివారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మియాపురం గోవర్ధన్, అయితే యాకుబ్, పాలక కవిత గడ్డం నాగరాజు, స్వామి, సతీష్, సోములు, మమత, శైలజ, మంజుల, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలను ఆదర్శంగా తీర్చిద్దుకోవాలి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
గ్రామ పంచాయతీలను అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని నర్సం పేట డీఎల్‌పివో వెంకటేశ్వర్లు వరంగల్ డీఎల్ పివో ప్రభాకర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండ లంలోని రాంపూర్, మేడపల్లి, కొండాపూర్ గ్రామ పంచాయతీలను వారు సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, స్మశానవాటికలను, బృహత్ పల్లె ప్రకృతి వనాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం అన్ని వనరులతో కూడి వసతుల కల్పన చేసుకు న్నట్లయితే ఆదర్శ గ్రామాలుగా ప్రజల సహ కారంతో తీర్చిదదిద్దపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, సర్పంచ్ చింతపట్ల సురేష్, పంచాయతీ కార్యదర్శులు ధర్మేందర్, శ్రావణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విద్యుత్ చార్జీలతో ప్రజలపై పెనుభారం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
అదనపు విద్యుత్ చార్జీలతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలపై పెను భారం మోపుతుందని ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు విద్యుత్ ఏసీడీ చార్జీలను నిరసిస్తూ స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఎంసిపిఐయు ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వేసవి కాలం రాకముందే తెలంగాణలో విద్యుత్ కష్టాలు మొదలయ్యాయన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండుతున్నాయని అంతేగాక అదనపు ఛార్జీలను రైతులను నట్టేట ముంచుతున్నాయన్నారు. ఉందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఉచిత కరెంటు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మరోసారి ప్రజలను మోసం చేశాడన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ముఠి శ్రీను, మొగిళి వెంకటరెడ్డి, రాజిరెడ్డి, అచ్చ్యానాయక్, సాంబయ్య, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

## మహిళల హక్కులకై పోరాడుదాం



**నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు 7, 8లలో మహబూబాబాద్‌లో జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క పిలుపునిచ్చిరు. మహాసభలకు ముందుగా ఏడున మహిళా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటాయని బహిరంగ సభలో ప్రగతీశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.సంధ్య, జాతీయ ఉపాధ్యక్షులు రామాసుందరి, ప్రము ఖ మేధావి ఆదివాసీ హక్కుల ఉద్యమ నేత సోని సోరి, సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గని ఐలయ్య తదితరులు ప్రసంగిస్తారని ఆమె వివరించారు. ఈ సభలను జయప్రదం చేయాలని పూలక్క పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరింరు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకులు రాజక్క, మౌనిక, నర్సక్క, మంజుల, సుమలత, పాల్గొన్నారు.

## కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి



**దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని స్థానిక తహసీల్దార్ సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని కేశవపురం మల్లంపల్లి గ్రామాలలో శుక్రవారం కంటివెలుగు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిచూపు మందగించే వారు కళ్లను పరీక్షించుకొని కళ్లజోళ్లను తీసుకోవాలన్నారు. కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కళ్లల్లో నలకలు పడకుండా చూసుకున్నప్పుడే ఎలాంటి వ్యాదులు దరిచేరవన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ వనమాల, ఆర్ఐ ఆనంద్‌కుమార్, సూపర్‌వైజర్ రవీందర్, హెల్త్ అసిస్టెంట్ సాయికృష్ణ, చాణిక్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# విధులకు డుమ్మా కొట్టిన అంగన్వాడీ ఉపాధ్యాయునరాలు

**-గతంలో మాదిరిగానే మళ్లీమళ్లీ విధులకు డుమ్మా**

**-ఉన్నతాధికారుల ఆదేశాలను బేకతా చేస్తున్న అంగన్వాడీ టీచ్చర్**



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ఉప్పర కాలనీలో అంగన్వాడీ కేంద్రం టీచర్ విధులకు డుమ్మా కొట్టారు. పై అధికారుల దగ్గర అనుమతి కోరకుండా పై అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే విధులకు డుమ్మా కొట్టి అంగన్వాడి కేంద్రాన్ని మూసివేసింది. అత్యవసర పనుల నిమిత్తం వెళ్లాల్సి ఉండి విధులకు హాజరుకాన్ని పరిస్థితుల్లో పై అధికారులకు విషయాన్ని తెలియజేసి అనుమతులు ఇచ్చిన తర్వాత మాత్రమే వెళ్లాల్సి ఉండ ఉప్పర కాలనీలోని అంగన్వాడీ కేంద్రానికి చెందిన టీచర్ మాత్రం తాను ఎవరి అనుమతి కోరవలసిన అసరం లేదు అన్నట్టుగా పై అధికారులకు తెలియజేయకుండానే తన సొంత పనుల నిమిత్తం విధులకు డుమ్మా కొడతున్నారు. గతంలో కూడా ఇలానే పలుమార్లు విధులకు డుమ్మా కొడుతుండడంతో పిల్లల తల్లిదండ్రులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు స్పందించిన ఉన్నతాధికారులు అంగన్వాడీ టీచర్‌పై విచారణ జరిపి మరల మీపైన ఇటువంటి సమస్య ఎదురు కాకుండా చూసుకోవాలని ప్రతిరోజు విధులకు హాజరుకావాలని హెచ్చరించారు. అయినా కూడా ఈ టీచర్ వారి హెచ్చరికలకు ఏమాత్రం లెక్క చేయకుండా వారి ఆదేశాలను బేకాతారు చేస్తూ మళ్లీ విధులకు డుమ్మా కొడుతున్నారు. ఇలా టీచరన విధులకు రాకుండా ఉండడం వలన పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో ఉన్నతాది కారులను వేడుకుంటున్నారు. ఈ విషయంపై ఎటూరునాగారం ప్రాజెక్ట్, మంగపేట మండలం మల్లూరు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మిని వివరణ కోరగా ఉప్పర కాలనీకి చెందిన అంగన్వాడీ టీచర్స్ మా దగ్గర ఎటు వంటి సెలవు కొరకు అనుమతులు కోరలేదని, మేము ఆ టీచర్స్‌కి అనుమతి ఇవ్వలేదని, ఈ విషయంపై విచారణ జరిపి అంగన్వాడీ టీచర్స్ పై తగిన చర్యలు చేపడతామని వారు తెలియజేశారు.

# పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**పాలకుర్తి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**
ఈనెల 12నుంచి పాలకుర్తిలో ప్రారంభమయ్యే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చేపట్టే పాదయాత్రను సీఐటీయు నాయకులు శుక్రవారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు నిర్ణయించాలని అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు కారినమకుల సమస్యల పరిష్కారం డిమాండ్ల సాధనకోసం పోరాటాల పురిటిగడ్డ వీరనారి చిట్యాల ఐలమ్మ స్వగ్రామమైన పాలకుర్తి నుంచి ఈనెల 12న పాదయాత్ర ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు సుదీర్ఘకాలం పోరాటం చేస్తే ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదిక లేకుండా అశాస్త్రీయంగా జీవోనంబర్ 51తెచ్చిందన్నారు. జీపీ చట్టం ప్రకారం పంచాయతీ సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేసి కారోబార్ బిల్ కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించి వారిని అసిస్టెంట్ కారన్యదర్శిలుగా నియమించి ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, జీపీ ఉద్యోగుల సంఘం రాష్ట్రనాయకులు పూజారి సమ్మయ్య, చిట్యాల సోమన్న, రామచంద్రం, లాజర్, రాజు, ప్రతాప్, మదార్, నాగయ్య, సంపత్, సోమన్న పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**
డివిజన్‌కేంద్రాల్లో ముదిరాజ్‌సంఘం నాయకులు మునిగెల శంభయ్య కుమారుడు మునిగెల శివకృష్ణ గుండెపోటుతో మృతి చెందగా శుక్రవారం జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి శివకృష్ణ పార్థీవదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసి ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తోపాటు ఎంపీటీసీ మునిగెల రాజు, మత్స్యశాఖ చైర్మన్ మునిగెల వెంకటేశ్వర్లు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మునిగెల రాజు, మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్, ముదరాజ్ నాయకులు మునిగెల రాములు, అంజయ్య, వీరన్న, మల్లయ్య పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం

**కొడకండ్ల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**



మండలంలోని ఏడు నూతుల గ్రామంలో శుక్రవారం ప్రనాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యనుబోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుమచందన, మండల విద్యాశాఖ అధికారిగా అభినయ్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.మురళీకృష్ణ, ఉన్నత పాఠవాల ప్రధానోపాధ్యాయులు సంపత్, ఎస్ఎంసీ చైర్మన్ సమ్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు బాలష్‌రెడ్డి, రేణుక, శ్రీనివాస్, వెంకటేశ్, శివరాత్రి వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గట్టయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



**చిల్పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికిచెందిన బీఆర్ఎస్‌పార్టీ మండల ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య అస్వస్థతకు గురై అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆస్పత్రిని సందర్శించి గట్టయ్యను పరామర్శించారు. ఈసం దర్భంగా గట్టయ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వెంకటేశ్వస్వామి దేవస్థానం చైర్మన్ శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# పోలీస్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు ఎస్పీ



**ములుగు టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్ కుమార్ లు శుక్రవారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి రంగనాధ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించారు.

# కోనోకార్పస్ మొక్కలను తక్షణమే తొలిగించాలి


**బిఎస్పీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు అన్న మొహన్ కుమార్**



**ములుగు టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
పాల్‌సాబ్‌పల్లి, రంగరావుపల్లి ప్రకృతి వనాల్లో కోనోకార్పస్ మొక్కలను, ములుగు టౌన్‌లో ఉన్న మొక్కలను తక్షణమే తొలిగించాలని బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు అన్న మొహన్ కుమార్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిషేదించిన కోనోకార్పస్ మొక్కలను ప్రజలు ఆహ్లాద వాతావరణం కోసం తిరిగే ప్రకృతి వనాల్లో పెంచడం విడ్డూరమని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభవాన్ని చూపే మొక్కలను సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి తొలిగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి ఉషా

**దేవరుప్పుల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని భార్గవి గార్డెన్‌లో కడవెండి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిక్కంటి వేమన్న-అంజమ్మ దంపతుల కుమార్తె వివాహ వేడుకకు మంత్రి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, తోటకూరి కృష్ణయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, మాజీ సర్పంచ్ సుడిగెల హనుమంతు, జేరిపోతుల సాయిలు, కాశబోయిన మల్లేశ్, గడ్డం రాజు, పానుగంటి కృష్ణ, బానోతు నవీన్ పాల్గొన్నారు.

# తల్లుల చెంత.. భక్తుల పులకింత

## జనారణ్యంగా చింతలగట్టు
## బోనమెత్తిన జెడ్పీటీసి
## నేడు జాతర ముగింపు

**గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**
తమ ఇష్టదైవాలైన ఆదివాసీ దేవతలు సమ్మక్క, సారాలమ్మ తల్లులను పూజించిన భక్తులు పులకించిపోయారు. యేడాదికోమారు వనదేవతలకు మొక్కులు చెల్లించుకొని ఆ తల్లుల దీవెనలు పొందేందుకు తాప త్రయ పడే భక్తులు జాతర గద్దెలపై వారిని తనవితీరా దర్శించుకొని పొంగిపోయారు. తల్లుల చెంత పూనకాలతో ఊగిపోయారు. మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మల జాతర ప్రాంగణం శుక్రవారం జనం రద్దీతో కిటకిటలాడిపోయింది. జాతర ప్రాంగణం చుట్టూ ఎటు చూసినా చెట్ల నీడన చేరిన భక్తులు వంటావార్పు చేసుకోవడం కనిపించింది. గూడూరు మండలంతో పాటు పరిసర మండాలల నుండే కాకుండా జిల్లాయేతర ప్రాంతాల నుండి కూడా తరలివచ్చిన భక్తులు తొలుత వనదేవతలను దర్శించుకొని కోళ్లు, యాటలు సమర్పించుకున్నారు. జాతర పూజారులు, శివసత్తులతో కలిసి భక్తులు వనదేవతలకు బోనాలు సమర్పించారు. నాలుగు రోజుల పాటు జరగనున్న చింతలగట్టు జాతర ఈనెల 1 నుండి మండ మెలుగుడు పండుగతో ప్రారంభం కాగా ఆరోజు నుండే మొదలైన భక్తుల తాకిడి క్రమంగా పెరగగా శుక్రవారం ఆ సంఖ్య రెట్టింపైంది. గూడూరు జెడ్పీటీసి సభ్యురాలు గుగులోతు సుచిత్రబాలునాయక్ శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి బోనమెత్తారు. తల్లులకు పట్టువస్రా_ లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మద్య, మాంసాలకు ప్రాధాన్యతనిచ్చే జాతర కావడం వల్ల చింతలగట్టు జాతరలో శుక్రవారం మద్యం ఏరులై పారింది. జాతరలో ఏర్పాటు చేసిన రెండు మద్యం కౌంటర్లలో జనం మద్యం కోసం ఎగబడ్డారు. ఇదే అదనుగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయించిన దుకాణదారులు తమ జేబులు నింపుకున్నారు. జాతర కమిటి ఆధ్వర్యంలో లైటింగ్, మంచినీటి ఏర్పాట్లు చేసినప్పటికీ మినరల్ వాటర్ కోసం జనం ఎగబడ్డారు. జాతరకు పెద్దెత్తు_న తరలి వచ్చిన యువత గుడి వద్ద డిజె నృత్యాలతో అదరగొట్టారు. పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కూడా జాతరలో పహారా కాసారు. గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారిపై ఈ జాతర ప్రాంగణం ఉండగా వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు అవసరమైన జాగ్రత్తలను పోలీసులు చేపట్టారు. చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ తల్లుల ఏడాది జాతర శనివారం నాటితో ముగియనుంది. తాము ఆశించిన మేరకు ఈసారి భక్తుల తాకిడీ ఉందని జాతర కమిటి, పూజారుల కమిటి ప్రతినిధులు తెలిపారు.





# చిన్నపిల్లలలో పోషక లోప నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



**మహబూబాబాద్,ప్రభాతవార్త:**
చిన్నపిల్లలలో పోషక లోప నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో 0 నుండి 6 సం॥ల లోపు పిల్లల్లో ఎత్తు, బరువులను ఎప్పటికప్పుడు చూసుకుంటూ వారి ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పిల్లలు ఎదుగుదల, బరువులో తక్కువ ఉన్నవారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా అధికారులు చూసుకోవాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే తెలియచేయాలని, అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ సమీక్షలో జిల్లా సంక్షేమ అధికారిణి నర్మద, సిడిపివోలు, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బొడ్రాయి పున:ప్రతిష్ట వేడుకలు

## 3వ రోజు పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





## భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు

**మహబూబాబాద్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:**
గత కొన్ని సంవత్సరాల క్రితం జిల్లాలో నెలకొల్పిన బొడ్రాయి గ్రామ దేవతను ఆ తరువాత పండుగ వేడుకలను నిర్వహించకపోవడంతో గత మూడు రోజుల క్రితం నుండి బొడ్రాయి గ్రామ దేవత పున:ప్రతిష్ట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాతబజారు వేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో నూతనంగా బొడ్రాయి పున:ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సతీమణి సీతామహాలక్ష్మి దంపతులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులైన మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి దంపతులు, మిగతా కమిటీ సభ్యుల దంపతులు యాగశాల, కుంకుమార్చన, జలాభిషేక వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా బొడ్రాయి గ్రామ దేవత పున:ప్రతిష్ట చేయడం సంతోషంగా ఉందని, ఈ ప్రాంత ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మార్నేని వెంకన్న, ఎడ్ల వేణుమాధర్, కర్పూరపు గోపి, పిల్లి సుధాకర్, వంగ అశోక్, ఎడ్ల రమేష్, మాలె నాగేశ్వర రావు, బోనగిరి గంగాధర్ నాథ్, మాలె హేమచంద్రరావు, కుడికాళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం పెద్ది కొత్త నాటకం

## కాంగ్రెస్‌పై ఆరోపణలు సరైంది కాదు

**నర్సంపేట, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలో 37 కుల సంఘాల భవన నిర్మాణాలపై తన చేతకాని తనాన్ని కప్పు పుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీపై బురద జల్లుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓట్ల కోసం కొత్త నాటకాన్ని తెరలేపారని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. 2018 ఎన్నికల నాడు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో వచ్చే ఎన్నికల్లో ఓటు ఎలా పొందాలి ప్రజలను మళ్లి మోసం ఎలా చేయాలి అనేది బీఆర్ఎస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఘాటుగా విమర్శించారు. నర్సంపేట ఆర్ఎంబి గెస్ట్‌హౌజ్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిపిసి సభ్యులు పెండెం రామానంద్ వేముల సాంబయ్యగౌడ్ ప్రశ్నించారు. బీసీలకు రుణాల పేరుతో డబుల్‌బెడ్ రూమ్ల పేరుతో ఎమ్మెల్యే ఇప్పటికే నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడని మళ్లీ ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములకల వినోద సాంబయ్య, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ములకల మనీష్, కాంగ్రెస్ నాయకులు మాదాసి రవి, కుంకిసా మదన్‌గౌడ్, గిరగాని రమేష్, చింతల క్రాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై మండిపడ్డ జెడ్పీ చైర్‌ఫర్సన్

## శ్రీధర్‌బాబు వ్యవహారశైలీ మార్చుకోవాలని హితవు
## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన శ్రీహర్షిణీ-రాకేష్

**మహదేవపూర్(కాటారం),ప్రభాతవార్త**
మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ జాగ్రత్తలు, సూచలు ఇస్తు వైద్యుల నిర్లక్ష్యంపై ఛైర్‌ఫర్సన్ సీరియస్ అయ్యారు. డయాలసిస్ ఏర్పాటుపై రివ్యూ సమావేశం ఏర్పాటు చేసిప ఆసుపత్రి ఛైర్మన్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వ్యవహార శైలిపై వారు మండిపడ్డారు. నియోజకవర్గంలో అనేకమంది నిరుపేద కుటుంబానికి చెందిన వారే ఉంటారని అందునా తూర్పు డివిజన్ పరిధిలోని ఎక్కువ మంది రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు ఉన్నాయన్నారు. వీరికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రి నుండి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుంటే ఆసుపత్రికి మెరుపు తీగలాగా వ్యవహరించే శ్రీధర్‌బాబు కనీస పర్యవేక్షణ చేసే సమయం లేదనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో వైద్యులు ఉంటున్నారా, వసతులు ఉన్నాయా అని మాత్రం అవసరం లేదని రోగుల పట్ల అజాగ్రత్తగా ఉంటూ జనంపై ప్రేమ ఉన్నట్లు చుట్టపు చూపుగా వచ్చిపోతున్న శ్రీధర్‌బాబు వ్యవహరి శైలీ ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లాలో మెడికల్ కాలేజీ ప్రారంభ సమావేశంలో తూర్పు డివిజన్ మహదేవపూర్ సిహెచ్‌సికి డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. స్పందించిన మంత్రి వెంటనే డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. దీనిలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, యువజన నాయకుడు జక్కు రాకేష్ కలిసి డయాలసిస్ సెంటర్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే పేద ప్రజలకు పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అందించిన సేవలు అందేవిధంగా డాక్టర్ల కొరత లేకుండా ప్రయత్నం చేస్తాం అని వెల్లడించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు స్థానిక సర్పంచ్ శ్రీపతి బాపు, ఎంపిపి రాణిబాయి-రామారావు, బిఆర్ఎస్ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, వైద్యులు, వైద్య సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# సంస్థాగతంగా బిజెపిని భలోపేతం చేయాలి

## రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే
## గెలుపుకు భూతు స్థాయి కమిటీలు అనివార్యం
## సమన్వయంతో అధికార పార్టీని ఎదురుకోవాలి
## నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలే రాష్ట్రంలో గెలిపిస్తాయి
## బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బంగారు శృతి



వరంగల్, ప్రభాతవార్త :
భారతీయ జనతా పార్టీని ప్రతి జిల్లాలో భూతు మండల గ్రామ స్థాయిలో భలోపేతం చేస్తే నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలే తెలంగాణలో గెలిపిస్తాయని తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి జోనల్ ఇంచార్జి బంగారు శృతి అన్నారు. శుక్రవారం వరంగల్ తూర్పు నయోజక వర్గలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కులుంబ పాలనతో పాటు అవినీతి పాలన పెరిగి పోయిందని రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిన కెసిఆర్ కు తెలంగాణలో రోజులు దగ్గర పడ్డాయని అందుకే గల్లీలో చేయని రాజకీయం ఢిల్లీలో చేయడానికి బయలు దేరాడని అన్నారు. పేరు మాత్రమే మారింది డిఎన్ఎ మారలేదని ఉత్తరకుమార ప్రగల్బాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అప్పులు చేయడం ఆస్తులు కూడబెట్టుకోవడం కెసిఆర్ పాలసి అయితే అహర్నిషలు కష్టపడి దేశాన్ని సశ్య శామలం చేయడం నరేంద్ర మోడి పాలసి అని అన్నారు. భారతదేశంలో మొట్ట మొదటి సారిగా జి 20 దేశాలకు నాయకత్వ వహించే ఘనత రావడం గర్వించే విషయమని, స్టార్టప్ ఇండియా యోజన ద్వారా అనతి కాలంలోనే భారతదేశం అతి పెద్ద ఐటి హబ్‌గా ప్రపంచ దేశంలో మూడవ స్థానం సంపాదించు కోవడం ఇలాంటి ఘనతలు దేశ ప్రదాని ఖాతాలో ఎన్నో ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నేటి వరకు ఒక లక్ష నాలుగు వేల కోట్లతో జాతీయ రహదారుల నిర్మానం జరిగిందని, రామగుండంలో ఎన్.టి.పి.సి ద్వారా 4000వేల మెగావాట్ల అదనపు విధ్యుత్ కేంద్రం ఏర్పాటు, 3000వేల ఉద్యోగాలు కల్పించే పిరియాడిక్ ఓవర్ హాలింగ్ వర్క్‌షాప్ నిర్మానం ప్రారంభం చేయడం, మేక్ ఇన్ ఇండియా యోజన ద్వారా విదేశీ పెట్టుబడులకు ఉత్పత్తులకు భారత దేశం కేంద్రగా మారడం వందే భారత్ రైలు, గరీభ్ కళ్యాన్ అన్న యోజన ఇలా ఎన్నో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్ కుసుమ సతీష్ బాబు, రాష్ట్ర నాయకుల వల్లాల వెంకట రమణ, రత్నం సతీష్ షా, ఎరుకల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్, బాకం హరిశంకర్, కొత్తకొండ రాజేష్, సముద్రాల పరమేశ్వర్, ఆడెపు వెంకటేశ్వర్లు, భైరి శ్యాం సుందర్, దేవేందర్ రెడ్డి, మల్లాడి తిరుపతి రెడ్డి, పొట్టి శ్రీనివాస్ గుప్తా, బండి సుజాత, బండారి కళ్యాణి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.




# తూర్పులో గడప గడపకు పాదయాత్రతో వస్తా

## తూర్పులో ఎమ్మెల్యే భూకబ్జా దారులను పెంచి పోషిస్తున్నాడు
## అవినీతి పాలన అంతం కొండా దంపతులతోనే సాధ్యం
## మాజీ ఎమ్మెల్సీ మరళీధర్ రావు



వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 03:
వరంగల్ తూర్పు నియోజవర్గంలో కొండా దంపతులు గడప గడపకు పాదయాత్రతో తిరుగుతారని అధికార పార్టీ అవినీతిని భరతం పడుతామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. శుక్రవారం హన్మకొండ క్యాంపు కార్యాలయంలో తూర్పు నియోజక వర్గ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్ట బోయే హాత్ సే హాత్ జోడో యాత్ర ఈ నెల 9నుండి వరంగల్ తూర్పులో ప్రారంభిస్తామని అన్నారు. కొండా దంపతులపై మాట్లాడడం కొందరికి ప్యాషన్ అయితే మరి కొందరికి రాజకీయ లబ్ది అయ్యిందని అందుకే కొండా దంపతులు పార్టీలు మారుతున్నారని వదంతులను సృష్టిస్తున్నారని అన్నారు. అలాంటి వారికి మాత్రమే ప్రత్యేకంగా చెబుతున్నాం కొండా దంపతులు కాంగ్రెస్‌లోనే ఉంటారు ప్రజా సమస్యలపై పోరాడుతారని తేల్చి చెప్పారు. అహంకారంతో విర్రవీగుతున్న అధికార పార్టీ నాయకులను గద్దె దించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని కల్లి బొల్లి మాటలు చెప్పుకుంటూ కాలం వెల్లదీసే నాయకులు గుర్తుంచుకోవాలని అన్నారు. పాదయాత్రలో అవినీతి అధికార పార్టీ నాయకుల సంగతి తేసుస్తామని తూర్పులోని ఎమ్మెల్యేతో సహా అందరూ భూకబ్జాదారులేనని అందరి భరతం పడుతామని కొండా దంపతులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎవరూ సంసయించాల్సి న అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేష్, కరాటే ప్రభాకర్, బెడిదె వీరన్న, మడిపెల్లి కృష్ణ, దూడ యాదవ్, ఫక్రుద్దీన్, సాజిద్, యూసుఫ్, రేనికుంట్ల శివ, బొరి శెట్టి శ్రీలత, ముద్దసాని శ్రీను, స్వప్న మురళి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్‌తో రైతులకు అధిక దిగుబడి

## కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెంద్యాల తిరుపతి రెడ్డి



ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 03:
రైతు పండించే పంటలకు యూరియా ఎరువులను డ్రోన్‌తో పిచికారి చేయడంతో అదిక దిగుబడులు చేయొచ్చని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెంద్యాల తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో పండిస్తున్న వరి మొక్క జొన్న సాగును పర్యవేక్షించి అనంతరం రైతులతో మాట్లాడారు. నానో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు నానో యూరియా ఇఫికో కంపెని ద్వారా ఏర్పాట్లు చేస్తున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లక్కీరెడ్డి తిరుపతి రెడ్డి మోసాలకు బలి కావద్దు

## పెద్దపెల్లి బిజెపి జిల్లా కార్యదర్శి కర్ర సంజీవ రెడ్డి

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 03:



కుంద చికెన్ బిర్యాని చిత్ర నిర్మాత లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి మోసాలకు బలి కావద్దని పెద్దపెల్లి బిజెపి జిల్లా కార్యదర్శి కర్ర సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుండా చికెన్ బిర్యాని చిత్రానికి సహాయ నిర్మాతగా వ్యవహరిస్తున్న లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి అలియాస్ లక్కీ గతంలో ఫార్మా కంపనీల పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురు ఎమ్మెల్సీ కవితను వ్యాపార భాగస్వామిగా బిఐఎస్ అధికారుల సంభిందిత వ్యక్తులను వ్యాపార భాగస్వాములను చేసుకుని కొన్ని కోట్ల కొల్లగొట్టి వారిని మోసం చేసి మోసపోయిన భాదితులపై భౌతిక దాడులకు దిగాడని కోట్లు బిలువ చేసే భూములను ఆక్రమించాడని అన్నారు. సొంత బావనైన నన్నే మోసం చేయడానికి వెనకాడలేదని ఇక ఇతరులు విషయంలో ఎలా ఉంటాడో అర్థం చేసుకోవచ్చని నేడు చిత్రం నిర్మానం పేరుతో అశావాహులను మోసం చేయడానికే చిత్ర రంగాన్ని ఎంచుకున్నాడని దయచేసి ఎవరూ మోసపోకూడదని విజ్ఞప్తి చేశారు.

# జనం మధ్య కార్పోరేటర్ జన్మదిన వేడుకలు

## అంబరాన్నంటిన అభిమానుల కోలాహలం
## శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కార్పోరేటర్



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి జన్మదిన సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి సిద్ధిపేట నుంచి చెరవాణిలో, పలువురు కార్పోరేటర్లు బస్వరాజు కుమారస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్‌లోని పోచమ్మమైదాన్ జంక్షన్, కొత్తవాడ, బ్యాంక్ కాలనీ, రఘునాథ్‌పూరి, ఎస్సీ కాలని వివిధ అపార్ట్‌మెంట్‌లో స్థానిక ప్రజలు, అభిమానులు, బల్దియా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, యువత ఆధ్వర్యంలో సుమారు 27 చోట్ల కేక్ కటింగ్‌లు చేసి అన్నదాన కార్యక్రమాలతో పాటు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అభిమానులు బాణాసంచా పేల్చి తమ నాయకుడికి ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌లో స్థానిక యువకులు డీజే ర్యాలీతో దాదాపు రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు సంబరాలు అంబరాన్నంటేలా జన్మదిన వేడుకలునునిర్వహించారు. ఈ సందర్భంగా బస్వరాజు కుమారస్వామి మాట్లాడుతూ ఎన్నో అవాంతరాలు, ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటన్నింటిని అధిగమించి అభిమానులు, స్థానిక ప్రజల ఆశీస్సులు దీవెనలతో మరళ కార్పోరేటర్ అయ్యానని నా రాజకీయ జీవితంలో పదవిలో ఉన్నా లేకపోయినా స్థానిక ప్రజలను, నమ్ముకున్న వారిని చివరి రక్త బొట్టు ఉన్నంతవరకు ప్రజా సేవకే అంకితం అవుతానని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎంతో అభిమానంతో తన జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్య వాదాలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ట్రాఫిక్ ఎస్సై రావెళ్ల రామారావు, తౌటి శ్రీనివాస్, పంగ దయానంద్, యోసెబ్‌రాజ్, రైల్వే సుధాకర్, జన్ను సుధాకర్, పరమేశ్వర్, మంచ జితేందర్, ప్రశాంత్,నరేష్,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పోరేటర్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
గ్రేటర్ వరంగల్ నగరం 13వ డివిజన్‌లోని దేశాయిపేట బంగ్లా ప్రాంత పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు సరిగా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని స్పందించిన స్థానిక కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషి శుక్రవారం కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. అనంతరం మాసూం అలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలనుఅడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏఈలు, డీఈలు స్థానిక ప్రజలు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో ఇంద్రనీల్ పుట్టిన రోజు వేడుకలు

## వొడితల యువసేన అధ్యక్షుడు చిట్టిగౌడ్

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 03:
మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు ఇంద్రనీల్ బాబు వేడుకలు శుక్రవారం వొడితల యువసేన అధ్యక్షుడు చిట్టిగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వొడితల యువసేన అధ్యక్షుడు చిట్టిగౌడ్ మాట్లాడుతూ మాజీ రాష్ట్ర సభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు మనవడు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తనయుడు యువనాయకులు ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు ఈ సంధర్భంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొడిశాల వినయ్, మహిపాల్ రెడ్డి, శ్రవణ్, స్వామి, రమేష్ యాదవ్, పవన్, అర్జున్, సునీల్, రవిప్రసాద్, గణేష్, నవీన్, సాయి కృష్ణ, వంశీ రెడ్డి, అనిల్, శివ, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరిపాకాన పడిన మున్సిపల్ రాజకీయం..!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ మునిసిపాలిటీలో రాజకీయ సంక్షోభం ముదిరిపాకాన పండింది. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్‌పై 19మంది కౌన్సిలర్లు అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ శుక్రవారం సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ని కలిసి వినతిపత్రం అందచేశారు. కలెక్టర్ శివలింగయ్య కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్‌కు అందచేసినట్లు అసమ్మతి కౌన్సిలర్లు తెలిపారు. వెంటనే అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా వినతిలో పేర్కొన్నట్లు వెల్లడించారు. అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టేందుకు 16మంది సభ్యులతో కూడిన కోరం అవసరం కాగా, 11మంది అధికార పార్టీ అసమ్మతి కౌన్సిలర్లకు 8మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్దతు ప్రకటిస్తూ అదనపు కలెక్టర్‌కు అందచేసిన వినతిలో సంతకాలు కూడా చేయడం గమనార్హం. దీంతో జనగామ మునిసిపాలిటీ పరిధిలో 30మంది కౌన్సిలర్లలో 19మంది అసంతృప్తిని వ్యక్తం చేయడంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ఖాయంగానే కనిపిస్తుండటం గమనార్హం. గత వారం రోజులుగా 11మంది అధికార పార్టీ కౌనినసలర్లు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పిలుపుతో చర్చలు కూడా సాగించారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీలతో సంతృప్తి పడని కౌన్సిలర్లు గురువారం మధ్యాహ్నమే కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయత్నించి చివరల్లో విరమించుకున్నారు. ఐతే శుక్రవారం అంతా అనుకున్నట్లుగానే కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయత్నించినా అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్‌కు వినతిని



అందచేశారు. మొత్తంగా కౌన్సిలర్ల తిరుగుబావుటా జనగామ నియోజకవర్గ రాజకీయాల్లో సంచలనంగా మారింది. అవిశ్వాసం ప్రతిపాదన లెటర్‌ను కలెక్టర్‌కు అందచేసిన వెంటనే నాకు చైర్మన్ సీటు కావాలి, నాకు వైస్ చైర్మన్ సీటు కావాలని అసమ్మతి కౌన్సిలర్లు మాటామంతి చేసుకోవడంతోపాటు మహిళా కౌన్సిలర్లను మరో మహిళ కౌన్సిలర్ తన కారులో తీసుకవెళ్లడంతో అవిశ్వాసం తీర్మాణం చివరి వరకు నెగ్గుతుందా లేదా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే రోజులలో జనగామ నియోజకవర్గంలో కమలం పువ్వు జెండాను గెలిపియడమే బీజేపీ పార్టీ శాసనసభ్యున్ని గెలిపించడమే లక్ష్యంగా నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కార్నర్ మీటింగ్స్‌ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా శక్తికేంద్రాలను కేంద్రంగా చేసుకుని 105శక్తి కేంద్రాలలో బీజేపీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్స్ నియోజకవర్గంలో బీజేపీ సంస్థాగత పటిష్టతకోసం శక్తికేంద్రాలలో కార్నర్ మీటింగ్స్‌తోపాటు బూత్



స్థాయి బలోపేతం చేస్తూ కేంద్రప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని తెలిపారు. ఈనెల 1వ తేదీన ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లోని రాష్ట్రానికి సంబంధించిన పలు నిధుల గురించి, దేశం అభివృద్ధి విషయాలను దేశం ఆర్థికంగా బలోపేతం అవుతున్న సందర్భాలను సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈనెల 10నుంచి 25వ తేదీవరకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టడానికి బీజేపీ నియోజకవర్గం నిర్ణయించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో బీజేపీ ఎదుగుదలను తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి విచక్షణ కోల్పోయి విచక్షణ రహితంగా ప్రజాప్రతినిధి అన్న విషయం మరిచిపోయి బూతుల పురాణంతో బీజేపీపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. గ్రామగ్రామాన నరేంద్రమోడీకి విశ్వసనీయత పెరిగిన విషయాన్ని ఈ రోజు దేశంలోని ప్రజలందరు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్‌ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, బల్ల శ్రీనివాస్, శివరాజ్‌యాదవ్, అఫ్జల్, జూకంటి గణేష్, ఎర్రోళ్ల రామయ్య, రెడ్డబోయిన అంజనేయులు, మహేష్, గద్దరాజు, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, జలంధర్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**
మండలంలోని నమిలిగొండ గ్రామంలో ముదిరాజ్ మత్స్యపారిశ్రామిక సహకార సొసైటీ వారి ఆధ్వర్యంలో కోటిరూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన ముదిరాజ్‌కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి వేదపండితులు శ్రీధర్ నరేష్ మంత్రోచ్చారణల నడుమ భూమిపూజ కార్యక్రమం సొసైటీ అధ్యక్షులు కోల సమ్మయ్య, కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ చేతుల మీదుగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, ఉమ్మడి వరంగల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ నీలరాజు, జనగామ జిల్లా కార్యదర్శి బూర్ల శంకర్, గ్రామసర్పంచ్ ద్యాగల ఉప్పలస్వామి, ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్, సంఘం నాయకులు గోరంట్ల యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా నీలగట్టయ్య మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమని, పసుపు కుంకుమలతో మామిడితోరణాలతో, కంకణాలతో అంగరంగ వైభవంగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాగే ప్రతీ గ్రామగ్రామాన ముదిరాజ్ పెద్దమ్మతల్లి దేవాలయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ బండాప్రకాష్ ముదిరాజ్ నాయకత్వంలో ముదిరాజులంతా ఐకమత్యంగా ఉండాలని, ఏ గ్రామంలో దేవాలయాలు అవసరం ఉన్నాయో వాటి గురించి తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పురమని ఐలోని, పెద్దపుంద్రా వెంకట్‌రెడ్డి, ముదిరాజ్ కుల బంధువులు, ఆడపడుచులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ మండల కమిటీ ఎన్నిక



**బచ్చన్నపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**
పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు శుక్రవారం బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ పూర్తి స్థాయిలో ఎన్నిక జరిగినట్లు మండల కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ మండల కమిటీలో మండల ప్రధాన కార్యదర్శిగా అల్వాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా గార్లపాటి మహిపాల్‌రెడ్డి, జంగిటి రాజు, బాల్నేరాజేష్, ఈర్ల శివరాములు, పరిదే సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా జంగిలి స్వామి, మండల కోశాధికారిగా దేవరకొండ రమేష్, మండల కార్యదర్శులుగా అరుకల శ్రీనివాస్, నూకల భూపాల్‌రెడ్డి, నర్మెట చంద్రమౌళి, పొన్నాల కనకయ్య, దాసరం కిష్టయ్య, పందిపెల్లి నర్సిరెడ్డి, అవదూత శ్రీనివాస్, బందారం రాజు, అబ్బసని కుమారస్వామి, సహాయ కార్యదర్శులుగా బోదాసు స్వామి, ధూలిపాళ్ల రాజురెడ్డి, కాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పుట్ట నర్సింహులు, కొయ్యడ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వంచ వెంకట్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, కోడూరి మహాత్మాచారి, గట్టు మంజుల మల్లేశ్, చెరుకూరి శ్రీనివాస్, దాచెపల్లి నరినసంగరావు, నిమ్మ కరుణాకర్‌రెడినడ, దాచెపల్లి రాజయ్య, అల్వాల రమేష్, ఇదులకంటి వెంకట్‌రెడ్డి, జంగిటి నరేష్, నీల మల్లేశ్, బోధ బట్ల ఐలయ్య, సానికరాజు పాల్గొ న్నారు.

## జనగామ వార్త

# ఎమ్మెల్యే రాజయ్య చొరవతో మండలానికి అత్యధిక నిధులు

### -ప్రతిపక్షాలు అసత్యఆరోపణలు మానుకోవాలి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**
రాష్ట్రం నూతనంగా ఆవిర్భవించిన అనంతరం ఎమ్మెల్యే రాజయ్య చొరవతో నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలంలో అత్యధిక నిధుల కేటాయింపుతో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం మణికంఠ, మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ అన్నారు. వారాల రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి పోకల శివకుమార్, బొల్లం మణికంఠ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రఘునాథపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు కలిసి 2022-23సంవత్సరానికి గాను సీసీరోడ్లు, మన ఊరు మనబడి, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కింద మొత్తం 12కోట్ల 64లక్షల 50వేలు కేటాయించిన ఘనత ఎమ్మెల్యే రాజయ్యకు దక్కుతుందన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే రాజయ్య నడిపిస్తున్నారని ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ గడ్డపై ఎమ్మెల్యే రాజయ్య బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగురవేసేలా ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. క్రమశిక్షణతో పార్టీలో పనిచేసే వారికి సముచిత స్థానం దక్కుతుందన్నారు. ఈనెల 20తరువాత ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాలతో అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితబంధు పథకాల కేటాయింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, జిల్లారైతుసమన్వయ సమితి సభ్యురాలు ధోనికెల రమాదేవి, కొడిదేటి శంకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఉత్తపు ఉమారాణి, సత్యనారాయణ, శాగ సునీతరాజు, బక్కయాదగిరి, గుడి రాంరెడినడ, బొల్లపల్లి మంజుల, పద్మ, ఎంపీటీసీ సుల్తాన దేవేందర్‌రెడ్డి, బిర్రు మధు, అరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్, దుబ్బాక హరీష్, రమ్య, శివరాత్రి రాజు, శాగసురేష్ పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో ఆనందం నింపడంకోసమే కంటివెలుగు



**బచ్చన్నపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**
పేదల కళ్ళల్లో ఆనందం నింపడంకోసమే కంటి వెలుగు కార్యక్రమం అని జనగామ జిల్లా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రారంభించారు. ప్రజలకు కంటి పరీక్షలను వైద్యుల బృందం నిర్వహించారు. ఈసందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రంలో ప్రజలందరికి కంటివెలుగు కార్యక్రమాన్ని మొదటి విడత ప్రారంభించి అనేకమందికి కంటి అద్దాలను అందించారని, తిరిగి రెండోవిడత కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారన్నారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి మందులు, అద్దాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి గ్రామంలో కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ భవాని శశిధర్‌రెడ్డి, ఎంపీటీసీ చల్లా సక్కుబాయి, ఉపసర్పంచ్ బూడిద శ్రీనివాస్, వార్డుసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, వైద్య బృందం డాక్టర్ రమ్య పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలపై బిఎస్‌పి ఖండన

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఎస్‌పి నాయకులు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలో బిఎస్‌పి మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బిఎస్‌పి మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్ మాట్లాడారు. బిజెపితో వంద కోట్లకు బేరమాడి అడ్డంగా దొరికి పోయిన గువ్వల బాలరాజు అవగాహన లేకుండా, ఆలోచ చేయకుండా అర్థరహితంగా, అసత్యంగా మాట్లాడడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా బిఎస్‌పి మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు మాటా ్లడుతూ..రాష్ట్రంలో ప్రవీణ్ కుమార్‌ని ఆదరించడం భరించలేని బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఇనరంతరం పేద ప్రజలకు అండగా ఉండే వ్యక్తిపై బురదజల్లే ప్రయత్నం చేస్తు న్నారని, కానీ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మరోమారు ఇలాంటి అస త్యపు ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. వెంటనే ఎమ్మెల్యే



గువ్వల బాలరాజు బహిరంగ క్షమాపణ చెప్పా లని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో బిఎస్‌పి కాటారం మండల ఉపాధ్యక్షుడు ఎండి. మౌలానా, బిఎస్‌పి మహాముత్తారం మండల అధ్యక్షుడు రామగిరి రాజు, బిఎస్‌పి కాటారం సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేష్, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ ఛైర్‌ఫర్సన్

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రంలోని ఎల్‌జి గార్డెన్‌లో రవళి-సంజీవ రెడ్డిల వివాహానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ హాజరయ్యారు. అదేవిధంగా మండలంలోని దుబ్బపల్లెలో మమత-శశికాంత్ వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదింపజేశారు. కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో కొట్టె



సుకన్య-సతీష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, అయిత శకుంతల, వెన్నపురెడ్డి రామకృష్ణ రెడ్డి, దుర్కి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చల్ల పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామానికి చెందిన మేడ వెంకటరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి శుక్రవారం పరామర్శి ంచారు. ఈసందర్భంగా మృతుని ఆత్మశాంతి చేకూరే విధంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆర్థిక సాయంగా కొంత నగదును అందజేశారు. ఈపరామర్శలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ దుర్గం మల్లయ్య తదితరులు ఉన్నారు.



# సీపిని కలిసిన చల్ల నారాయణ రెడ్డి

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుబ్బారాయుడుని వారి కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సీపికి పూల మొక్కతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ప్రకటించారు.



## విద్యుత్ అదనపు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి

నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
పేద మధ్యతరగతి ప్రజానీకంపై మోపిన అడిషనల్ కన్సంప్షన్ డిపాజిట్(ఏసిడి) భారాలను ఉపసంహరించి రైతులకు నాణ్యమైన ఉచిత 24గంటల రెంటు అందించి




ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. లేకపోతే గతంలో చంద్రబాబు ప్రభుత్వానికి పట్టిన గతి బీఆర్ఎస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్), ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో కరెంటు ఏసీడీ చార్జీలను ఉపసంహరించుకోవాలని రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు అందించాలని డిమాండ్ చేశారు. ఏసీడీ చార్జీలు ఉపసంహరించుకొని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేకపోతే చంద్రబాబు ప్రభుత్వం హయాంలో జరిగిన విద్యుత్ ఉద్యమం రుచిని చవిచూడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్, ఎంసిపిఐ(యు) డివిజన్ నాయకులు మోటం సురేష్, కుక్కల యాకయ్య, మహ్మద్ పాషా, గణిపాక బిందు కట్టయ్య, బుచ్చయ్య, కాజా స్రవంతి అచలలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలు ఐక్యతను చాటుకోవాలి



చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
ఎలాంటి విభేదాలు ఉన్నా బిజెపి నాయకులు, కార్యకర్తలు ఐక్యతను చాటుకోవాలని బిజెపి నియోజకవర్గ చేరికల కమిటి ఛైర్మన్ అజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహారావు ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలోని బిజెపిప ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీ భలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమిష్టి కృషి చేయాలన్నారు. సమర్థవంతంగా పనిచేసే వారికి ఎల్లప్పుడు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, గ్రామ పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.




## పుట్ట మధును కలిసిన రత్న సౌజన్య రెడ్డి

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధును శుక్రవారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా మధును పూల మొక్కతో పాటు శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా మండలాల్లో పార్టీని బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో కాటారం గ్రామానికి చెందిన మాడెం శేషికాంత్-మమత నూతన దంపతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కాటారం ఎంపిటీసీ-2 తోట జనార్దన్‌లు శుక్రవారం ఆశీర్వదింపజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు దుర్గం మల్లయ్య, గోగు రాజేష్, తోట బాపు, గాలి సదువలి, పసుల శంకర్, జక్కయ్య, మోతె సాంభయ్య తదితరులు ఉన్నారు.

## గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

-జెడ్పీ ఛైర్‌ఫర్సన్‌ను సన్మానించిన తొలి ఖాతాదారుడు అరిగెల జనార్ధన్ గౌడ్



కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల గోదావరి అర్బన్ మల్టీ కో-ఆపరేటివన సొసైటీ క్యాలెండర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ చేతుల మీదుగా బ్యాంకు సిబ్బంది ఆవిష్కరింపజేశారు. అనంతరం సొసైటీ తరపున మొదటి ఖాతాదారుడు అరిగెల జనార్ధన్ గౌడ్‌తో జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానింపజేశారు. ఈకార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ గూడ లవుడు, తోట రాజు, సిబ్బంది సురేష్, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

# రెండవ రోజుకు చేరిన జర్నలిస్టుల ధర్నా

### పలు పార్టీల మద్దతు, సంఘీభావం

### జర్నలిస్టులకు పెరుగుతున్న మద్దతు



భూపాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లను జిల్లా కలెక్టర్ రద్దు చేయటం పట్ల జర్నలిస్టులు రిలే నిరాహారదీక్షలు చేపట్టగా పలు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, యువజన సంఘాలు, కుల సంఘాల నుండి మద్దతు వ్యక్తం అవుతున్నది. శుక్రవారం రిలే నిరాహారదీక్షలు రెండవ రోజుకు చేరగా పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు జర్నలిస్టులు చేస్తున్న నిరసన కార్యక్రమంకు సంఘీభావంను ప్రకటించారు. రెండవ రోజు జర్నలిస్టు చేపట్టిన నిరాహార దీక్షకు బిఎస్పి జిల్లా అధ్యక్షుడు దూడపాక సుమన్, నాయకులు రాపూరి ప్రవీణ్, సదానందం, బొద్దుల సతీష్, పొన్నం బిక్షపతి, దామోదర్, ఆనంద్, క్రాంతి, బెనర్జి, సంపత్, వైఎస్సార్ సీపీ టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, వర్తక వ్యాపారుల సంఘం అధ్యక్షుడు ఈగ రవికిరణ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జీ నాగుల అరవింద్, సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి, తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర నాయకులు కామిడి సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల రాజేశం, సీఐటియు జిల్లా అధ్యక్షుడు కంపేటి రాజయ్య, నాయకులు రమేష్, గోర్ల మేకల సంఘం నాయకులు సకినాల మల్లయ్య, చేపూరి ఓదెలు, ఒగ్గు కళాకారుల సంఘం నాయకులు ఉడుత మల్లయ్య, డిఎస్పి రాష్ట్ర కమిటీ సభ్యులు మంద రమేష్, జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ మెంబర్ చల్లూరి మదు, తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి మండలంగా కొనసాగిన సమయంలో 2013లో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అప్పటి తహసీల్ధార్ కేటాయించటం జరిగిందని వెల్లడించారు. ఇందుకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి జర్నలిస్టుల స్థలాల కోసం అనుమతి ఇవ్వటం జరిగిందని అన్నారు. కాగా జిల్లా ఏర్పాటు అనంతరం కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టగా ఇతర నిర్మాణాల కోసం జర్నలిస్టుల పట్టాలను కలెక్టర్ రద్దు చేయటం జరిగిందని, నిభందనల ప్రకారం జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా తిరిగి కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టులు చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గోన్నారు.

# గూడు లేని పేదలకు డబుల్ ఇండ్లను అందించాలి



రేగొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

మండలంలోని నిజాంపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళలు కలిసి రేగొండ తహశీల్దార్ షరీఫొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ..గూడులేని నిరుపేదలకు డబుల్‌బెడ్ రూంలను అందించాలని, ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు. ఈవిషయంపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గూడులేని నిరుపేదలకు ఇండ్లను అందించే విధంగా సహకరించాలని తాసీల్దార్‌ను కోరారు. ఈకార్యక్రమంలో బొమ్మకంటి సదానందం, బొమ్మకంటి స్వప్న, ప్రమీల, ఈర్ల శారధ, రాణి, కాడపాక సమ్మక్క, బొమ్మకంటి సంపూర్ణ, పెండ్యాల స్వరూప, అక్కపాక రమ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి



దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య మానవుడిపై పెనుభారం మోపుతున్నారని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యులు నాగెల్లి కొమురయ్య అన్నారు. మండలంలోని తిమ్మంపేట సబ్‌స్టేషన్ ముందు ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలపై విద్యుత్ ఏసీడీ బిల్లులు వేసి అధిక భారం మోపుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలపై అధికంగా విద్యుత్ బిల్లులు వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఏసిడి చార్జీలను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎల్లబోయిన రాజు, తడుక కౌసల్య, మొగిళి, సురేందర్, భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రైవేటు వాహనంలో వెళ్లి ప్రమాదాలకు గురికావద్దు



దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు వాహనంలో వెళితే ప్రమాధాలు జరుగుతాయని నర్సంపేట ఆర్టీసి డీఎం విజయమాధురి అన్నారు. మండల కేంద్రం నర్సంపేట ఆర్టీసి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రజలు క్షేమంగా గమ్యం చేరాలంటే ఆర్టీసి బస్సులో ప్రయాణం చేయాలన్నారు. సురక్షితంగా గమ్యం చేరుకోవాలంటే ఆర్టీసి బస్సులో ప్రయాణం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఆర్టీసిని సధ్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోకల మంజుల నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, మాజీ సర్పంచ్ ఎర్రల్ల బాబు, నల్ల వెంకటయ్య, కొలిపాక బిక్షపతి, కొమ్మ లక్ష్మయ్య, సిఆర్‌పి రవీందర్, గోవర్దన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నిరుపేదలందరికీ డబుల్‌బెడ్ రూంలు మంజూరు చేయాలి..



చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

నిరుపేదలందరికీ ప్రభుత్వం నివేశన స్థలాలు కేటాయించి డబుల్‌బెడ్ రూంలను నిర్మించి ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సిపిఎం మండల కార్యదర్శి చింతల రజనీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం తాసీల్దార్ సమ్మయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలందరికీ ప్రభుత్వ స్థలాల్లో డబుల్‌బెడ్ రూం నిర్మాణాలను చేపట్టి పంపిణీ చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో కేవిపిఎస్ నాయకుడు భిక్షపతి, మహిళా సంఘాల నాయకురాలు సునీత, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



రేగొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం విద్యుత్‌ఘాతానికి గ్యాస్ లీకేజీ అగ్ని ప్రమాదం వల్ల పర్ల లక్ష్మీ-రవికు సంబంధించిన ఇంటిలోని నిత్యవసర వస్తువులు, దుస్తులు, ఇతర సామాగ్రి అగ్నికి పూర్తిగా కాలిపోయాయి. అదృష్టవశాత్తు ఈసంఘటనలో ఎటువంటి ప్రాణహాని జరుగలేదు. ఈమేరకు రేగొండ తహశీల్దార్ షరీఫొద్దిన్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ పరిశీలకులు జూపాక నరేష్ కుమార్, స్థానిక సర్పంచ్, ఎంపిటీసీ సమక్షంలో కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జంగిలి నరేష్, ఎంపిటీసీ కుమారస్వామి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారాలపై అవగాహన కలిగి ఉండాలి



చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

పోషకాహారాల పట్ల గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించాలని సిడిపిఓ అవంతి అన్నారు. మండలకేంద్రంలోని అంగన్‌వాడీ62లో చిట్యాల సెక్టార్ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా సిడిపిఓ హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలలో సమయపాలన పాటించాలని ఆదేశించారు. కిషోర బాలబాలికలకు కేంద్రాలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. అనంతరం టోల్ ఫ్రీ బోర్డులను టీచర్లకు అందజేశారు. సమావేశంలో సూపర్ వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్**



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** ప్రతి రోజు జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు కార్మికులతో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బొడ్రాయి పండుగ పట్టణ ప్రజలందరూ ఘనంగా నిర్వహిస్తున్నారని మున్సిపల్ కార్మికులు మాత్రం జీతాలు లేక పండుగకు దూరంగా ఉండే అవకాశం ఉండదని వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్రా శ్రావణ్, రమణ, విజయ్, రాములు, ఎల్లయ్య, రంజిత్, శ్రీధర్, రామ్మూర్తి, మల్లేష్, వీరన్న, వేణు, ప్రవీణ్, నవీన్, ఉపేందర్, పాల్గొన్నారు.

# తపాలా శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- తపాలా శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎల్. సైదానాయక్**



**మహబూబాబాద్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తపాలా శాఖలో పథకాలను భారీగా ప్రకటించడం జరిగిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎల్. సైదా నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తపాలా శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో సింగిల్ ఖాతాను అత్యధిక పరిమితి 4 లక్షల 50 వేల నుండి 9 లక్షల వరకు, జాయింట్ ఖాతాకు 9 లక్షల నుండి 15 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. ఆడపిల్లల భవిష్యత్తు కొరకు కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందులో 2 లక్షల వరకు జమ చేసుకోవచ్చున్నారు. ఆయన వెంట అధికారులు రామచందర్, కోట సుధాకర్, జి. సుధాకర్, బి. ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కంబాలపల్లిలో సమ్మక్క సారలమ్మ జాతర

**- ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**



**మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా భక్తులు కోరిన మొక్కులు తీర్చే కొంగు బంగారమై సమ్మక్క సారలమ్మ మినీ జాతరను పురస్కరించుకొని మండలంలోని కంబాలపల్లి గ్రామ సమీపాన చెరువు ప్రాంతంలో ఉన్న దేవాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం దేవాలయంలో అమ్మవార్లకు మొక్కులు తీర్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ సొసైటీ చైర్మన్ నాయిని రంజిత్, సర్పంచ్ సంద వీరన్న, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు తేళ్ల శ్రీనివాస్, నాయకులు మందుల రఘు, అశోక్, నర్సింగ్ వెంకన్న, పూజారులు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

**- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. నరేష్ రెడ్డి**



**మరిపెడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** గంగమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామ ప్రజలు కృషి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం శివారులోని ఆకేరువాగు శివారులో గంగమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 25 లక్షల రూపాయల సొంత ఖర్చుతో గంగమ్మ ఆలయ నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామ ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా గంగమ్మ తల్లి చూడాలని ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాలం రవీందర్ రెడ్డి, అశోక్, అంబరీష, ఉపేందర్, శ్రీను, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిఏ విద్యార్థికి డిజిఎఎ సాయం

**గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త** పాండిచ్చేరి కేంద్రీయ విశ్వ విద్యాలయంలో ఎంబిఏ బ్యాంకింగ్‌లో సీటు పొందిన రైతు బిడ్డకు దామరవంచ గురుకులం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (డిజిఎఎ) ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసారు. ఈ సందర్భంగా డిజిఎఎ అధికార ప్రతినిధి మోహన్ సదరు వివరాలను తెలిపారు. మహబూబాబాద్ మండలంలోని శనిగపురం శివారు పెద్దతండాకు చెందిన రైతు బిడ్డ ప్రకాష్‌కు ఎంబిఎలో సీటు రాగా అంతగా ఆర్థికస్థోమత లేని ఆ విద్యార్థి తమ సంస్థను ఆశ్రయించగా విరాళాల ద్వారా సేకరించిన రూ.11350లను ఆయనకు అందజేసినట్లు తెలిపారు. డిజిఎఎ ద్వారా తమ వంతు సామాజిక భాధ్యతగా నిరుపేద విద్యార్థులకు సాయమందించడానికి సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు**



**మరిపెడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** 18 సం॥లు నిండిన వారందరూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచితంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉల్లేపల్లి గ్రామ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎం, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు కంటివెలుగు కార్యక్రమంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్లు ఓపికతో వృద్ధులకు కంటి పరీక్షలు చేసి అవసరమైతే వారికి సరైన కళ్లజోళ్లను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మధుకర్, అశోక్, ఎంపీటీసి భూక్యా జ్యోతి, కృష్ణ, వైద్యాధికారిణి వాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఏపిఎం రాములు, డీలర్ దాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి



**మహబూబాబాద్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** ఇళ్లు లేని అసంఘటిత రంగ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలని సిఐటియు నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్నలు డిమాండు చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇళ్లు లేనివారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని, స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేనివారికి 5 లక్షలు ఇస్తామని చెప్పి ఇన్ని సంవత్సరాలు దాటినా అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సురేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విష్ణు దుర్గాదేవున్ని దర్శించుకున్న గ్రామభక్తులు

**చిల్పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :** మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ ప్రజలు శ్రీ విష్ణు దుర్గాదేవి అమ్మవారిని భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అభిషేకాలు చేసి టెంకాయలు కొట్టి మొక్కులు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి బంగిమాటం స్వర్తిక్, గ్రామప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



వేద అకాడమివారు నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ రైటింగ్ రాష్ట్ర స్థాయి కాంపిటీషన్‌లో స్థానిక న్యూవిజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో బహుమతులను గెల్చుకున్నారు. 9వ తరగతికి చెందిన బి.మేఘన, 8వ తరగతికి చెందిన ఎస్.శ్రావణి, ఐదవ తరగతికి చెందిన కె.లిఖిత రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా వారికి రూ.2500ల నగదు బహుమతితోపాటు షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అదేవిధంగా వివిధ తరగతుల విభాగంలో పదిమంది విద్యా ర్థులు బహుమతులను సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల చలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయండి

కల్లూరు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



ఈ నెల 8వ తేదీన మధ్యాహ్న భోజన కార్మికుల చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూసి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్నట్లు ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో భోజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 8న హైద్రాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో కార్మికులు హాజరు కావాలని కోరుతూ కరపత్రాల ద్వారా మండలంలోని గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్మిక సంఘం నాయకులు వెంకట నారాయణ, దామాల దయాకర్‌రావు, కార్మికులు సత్యవతి, మారెమ్మ, అలివేలు, తిరుపతమ్మ, జ్యోతి, పద్మ, చిట్టెమ్మ, అప్పర్భి తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ, శాసన మండలి స్పీకర్‌లను కలిసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు తొలి రోజు శుక్రవారం ప్రారంభమై దృష్ట్యా సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మర్యాద పూర్వకంగా అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని కలిసిన వారిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీశ్‌రావు ఉన్నారు



## మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

కట్టంగూర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన చౌగోని శంకర్,సంధ్యలు నిరుపేద కుటుంబానికి చెందినవారు. వీరికి రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి.శంకర్ బొంగుల బట్టిలో కూలీపనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నారు. అయితే శంకర్‌కు లివర్ ఇన్ఫెక్షన్ అవ్వడంతో గురువారం నకిరేకల్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. పరిస్థితి సీరియస్‌గా ఉందని హైదరాబాద్ పెద్ద హాస్పిటల్ తీసుకెళ్లాలని డాక్టర్స్ తెలియజేశారు. ఆరోగ్యశ్రీ లో ఇంతక ముందు చికిత్స చేయించుకోవడంతో ఇప్పుడు అందులో చికిత్స చేయించలేని పరిస్థితి. డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఈ రోజు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు నకిరేకల్ హాస్పిటల్ వెళ్లి వీరికి రూ.11,111ల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, గుండ్ల సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్య లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు.

## మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులుగా బోయిని చంద్రమౌళి

దేవరకొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



మాలమహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా డిండి మండలం బొల్లనపల్లి గ్రామానికి చెందిన బోయిని చంద్రమౌళి ఎన్నిక య్యారు. శుక్రవారం నియోజకవర్గ మాల మహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి పాల్గొని నియా మకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మాలల ఐక్యత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అధ్యక్ష పదవికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, దేవరకొండ, నియోజకవర్గం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు గుండాల, మహిళ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్, ఎకుల రాజారావు, భయ్యా వెంకటయ్య ఉన్నారు.

## దళిత బంధు లబ్ధిదారుల యూనిట్లను పరిశీలించిన ఈడి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండల కేంద్రంలోని దళిత బంధు లబ్ధిదారులు ఏర్పాటు చేసిన యూనిట్లను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్ శుక్రవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని లబ్ధిదారులు గుంటి ఐలయ్య, పెడిపెల్లి యాదగిరి, కురేల్ల కుమారస్వామి యూనిట్లను పరిశీలించి, వారు నిర్వహిస్తున్న షాపులను పరిశీలించారు. అనంతరం ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుని మంచి లాభాలను గ్రహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వ సంక్షేమని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పరిషత్ సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఆపదలో అపన్నహస్తం సిఎం సహాయనిధి

నెల్లికుదురు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



అపదలో ఉన్న వారికి అపన్నహస్తంలా సిఎం సహాయనిధి ద్వార మంజూరైన ఆర్థికసహాయం ఉపయోగపడ్డుందని మండల ఎంపీటీసి ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన గాదే వెంకటమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార మంజూరైన చెక్కును ఎమ్మెల్యే బానోతు శంకర్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు, బిఆర్‌ఎస్ యూత్ డివిజన్ కార్యదర్శి వంగాల ఈశ్వర్, గ్రామ సీనియర్ నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

దంతాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



నిత్యం కల్లుగీత కార్మికులు వృత్తిని నమ్ముకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని అలాంటి వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని కల్లుగీత కార్మికుల సంఘం మండలాధ్యక్షులు గండి వెంకట నారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కల్లుగీత కార్మికుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు తండ రాములు, కొత్త అంతయ్య, గుండగాని లింగయ్య, చీకటి ఉప్పలయ్య, ఎంపీటీసి దుబ్బాకుల వెంకన్న, బూర వెంకన్న, ముత్తు శ్రీనివాస్, కొమురెల్లి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో రోడ్డు పనులు ప్రారంభం

డిండి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

డిండి పట్టణంలో 1వ వార్డులో ఎస్‌డిఎఫ్ ఎమ్మెల్యే గారి నిధులు రూ.10లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను, బిఆర్‌ఎస్ నాయకులు పొలం ఈశ్వరయ్యలు ప్రారం భించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో డిండి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈకార క్రమంలో మత్స్య శాఖ అధ్యక్షులు మేకల కాశన్న,ఉపసర్పంచి నూకం వెంకటేష్, బిఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మైనారిటీ అధ్యక్షులు కలీం,మండల సహాయ కార్యదర్శి బలుముల తిరుపతయ్య,మండల అధ్యక్షులు గుర్రం సురేష్, పట్టణ యువజన అధ్యక్షులు రషీద్,నాయకులు మూడవత్ రవి, కటికర్ల కరుణాకర్, వావిల్ల సలయ్య, రామచంద్రం, పోలం కృష్ణయ్య, వేషాల కుమారస్వామి, గుద్దేటి రాజు, మేడమోని నిరంజన్, బాసీద్,ముచర్ల విజయ్, వావిల్ల తిరుపతయ్య, పోలం ఆంజనేయులు, పోలం శేఖర్, గొడుగు తిరుపతయ్య పాల్గొన్నారు.

# అప్పుల తెలంగాణగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కేసీఆర్

## రుణమాఫి అని రైతులను మోసం చేసిన కేసీఆర్

## రైతు బంధు తప్పా అన్ని సబ్సిడీ పథకాలు బంద్ -వైఎస్ షర్మిల







**పర్వతగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ తెలంగాణను అప్పుల తెలంగాణగా ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తిరిగి నర్సంపేట నియోజకవర్గం నుండి మొదలైన వైఎస్ షర్మిల పాదయాత్ర వర్దన్నపేట మండలం సాయిరెడ్డిపల్లి, ఎబితండాలో ప్రవేశించి పర్వతగిరి మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని షర్మిలకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సివిల్ కాంట్రాక్టర్‌గా ఉన్న రమేష్ ఏ-వన్ కాంట్రాక్టర్ అయ్యాడని అడగడుగున భూ కబ్జాలు.. అన్యాయం, జరిగింది అంటే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తాడు అంటకదన్నారు. ఈయన అరాచకాలు భరించలేక.. వర్దన్నపేటలో సొంత పార్టీ కౌన్సిలర్లు ఎదురు తిరగారని, ఈయన అవినీతిపై నేను కాదు. పేపర్‌లోనే చేశామన్నారు. చివరికి గుట్టలు కూడా మాయం చేశాడన్నారు. ఇక స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సొంత ఊరును ఏమైనా పట్టించుకున్నాడా..? అన్నారు. డిగ్రీ కాలేజీ లేదు. కనీసం ఇంటర్ కాలేజి లేదు, వంద పడకల ఆసుపత్రి అని కట్టలేదు. పర్వతగిరి మండల కేంద్రంలో ఆసుపత్రి 24గంటలు నడిపిస్తున్నారన్నారు. ఈయన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎక్కడైనా పంచాయతీలు అభివృద్ధి చెందాయా..? సర్కారు నిధులు ఇవ్వదు.. కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా దక్కనివ్వరన్నారు. బిల్లులు చెల్లించక రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రాష్ట్రాన్ని ఉద్ధరిస్తామని నాలుగున్నర లక్షల కోట్లు అప్పులు పెట్టారు.. ఇనవ్ని అప్పులు తెచ్చిక ఎక్కడ పెట్టినట్లు అన్నారు. అప్పులు తెచ్చిన కేసిఆర్ కుటుంబాన్ని ఇలాంటి మంత్రులు, ఎమ్మెల్యేలు కుటుంబాలను బంగారం చేసుకున్నారన్నారు. రుణమాఫీ అని రైతులను మోసం చేసిన ఘనత కేసిఆర్‌దే. రాష్ట్రంలో 16లక్షల మంది రైతులను డీఫాల్టర్లుగా మార్చారన్నారు. రైతుబంధు తప్పా అన్ని సబ్సిడీ పథకాలు బందన్నారు. వ్యవసాయం వైఎస్ఆర్ హాయంలో పండుగలా ఉండేదన్నారు. ఇప్పుడు కేసిఆర్‌పాలనలో దండుగా మారిందన్నారు. తొమ్మిదేళ్లలో 8వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అంటే పండుగ ఎలా అవుతుందన్నారు. ఈ దిక్కుమాలిన కేసిఆర్ పాలనలో కనీసం ఉద్యోగాలు కూడా లేవన్నారు. మూడు ఎకరాల భూమి లేదు... పోడు పట్టాలు లేవన్నారు. కేసిఆర్ పాలన ఇక చాలన్నారు. మళ్లీ కేసీఆర్‌ను నమ్మితే రాష్ట్రాన్ని అమ్మేస్తాడన్నారు. వైఎస్ఆర్ పథకాలను మళ్లి బ్రహ్మాండగా అమలు చేస్తామన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని ఆశీర్వదించడన్నారు. తెలంగాణ ఉద్యమంలో బంగారు తెలంగాణ తెస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్ అప్పుల తెలంగాణ చేశాడన్నారు. కేవలం రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిపోయిందన్నారు. కేవలం ఇంటికే ఉద్యోగాలు లభించాయన్నారు. ప్రభుత్వం దరణి పోర్టల్ ఏర్పాటుతో ప్రజలను దగా చేస్తుందని షర్మిల పేర్కొన్నారు. ప్రజల భూములను కాపాడాల్సిన ప్రభుత్వం దరణితో దోచుకుంటుందన్నారు. విచ్చలవిడిగా రేట్లు పెంచి ప్రజల రక్తాన్ని తాగుతున్నారన్నారు. దరణిలో జరుగుతున్న మోసాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. అంతేగాక రెవిన్యూ వ్యవస్థనే నాషనం చేశాడన్నారు. కాగా ఐదేండ్లు పాలన కొనసాగించిన నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ప్రజలకు అండగా నిలిచాయన్నారు. ఆపదలో ఉన్నవారి కోసం 108, 104 ఉచిత వైద్య సేవలు ఆరోగ్యశ్రీ, విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్‌మెంట్ పెద్ద మొత్తంలో వ్యవసాయ పంట రుణాల మాఫీ చేసిన ఘతన వైఎస్‌దే అన్నారు. అంతేగాక పెన్షన్లు అందించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి భూములను కాపాడారన్నారు. నాటి పథకాలకు విరుద్దంగా రాష్ట్రంలో పాలన సాగుతుందన్నారు. పాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున మరోసారి ముఖ్యమంత్రి ప్రజల వద్దకు వస్తారన్నారు. ముఖ్యమంత్రి చెప్పే మాటలు విని వారు ఇచ్చే డబ్బులు తీసుకొని ఓటు వేయక గుణపాఠం చెప్పాలన్నారు. వైఎస్ఆర్ పార్టీ ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## కడియం యువసేన ఆధ్వర్యంలో నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**చిల్పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, మాజీసర్పంచ్ తాళ్లపల్లి సమనమయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్, మాజీ దేవస్థాన డైరెక్టర్ గజ్జెల దామోదర్, మండల నాయకులు రాజ్‌కుమార్, కడియం యువసేన అధ్యక్షులు ఇల్లందుల విజయ్, యువజన నాయకులు తాళ్లపల్లి క్రాంతి, మాలోతుసోమన్న, కొర్ర వెంకటేశ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నా పై గుడిసె వాసుల ఆరోపనలను ఖండిస్తున్నా

### ..కాలనీ అధ్యక్షుడు మంద మల్లేశం

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 03:**



నగరంలోని 2వ డివిజన్ భగత్ సింగ్ నగర్‌లో కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద మల్లేశం శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తనపై స్థానికంగా కొందరు పనికి మాలిన వారు గుడిసె వాసులతో కలిసి భూకబ్జాలకు పాల్పడుతున్నాడని చేసిన ఆరోపనల్లో వాస్తవాలు లేవని కొందరు వ్యక్తులు పని కట్టుకుని చేసిన విష ప్రచారం అని అన్నారు. స్లానిక భగత్ సింగ్ నగర్‌లో వర్షాకాలంలో వరదలు వచ్చి కాలనీ మునిగినప్పుడు చెట్లు కూలిపోయాయని, చీకట్లో పురుగు పూచి నుండి కరెంటు అదికారులకు సమాచారం ఇచ్చి కరెంటు వేయించానని కాలనీలో తనకు ఉన్న పేరు ప్రఖ్యాతలు చూసి ఓర్వ లేక కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. హన్మకొండ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం బాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, స్థానిక కార్పోరేటర్ సహాయ సహాకారాలతో కాలనీ అభివృద్ది చేశానని ఇలాంటి చిల్లర ఆరోపనలకు, రాజకీయాలకు భయపడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటెల పాపయ్య, ఉడుత అశోక్, మందకేత, తొగరి బిక్షపతి, ఎండి యాకూబ్ పాషా, కనకం సదానందం, అరిగెల రాజేశ్వరి, తిరుపతి, అమృత, అనిత, పాల్గొన్నారు.

## ఇళ్లస్థలాల కోసం ఐక్య పోరాట వేధిక ఆద్వర్యంలో ధర్నా

**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 03:**

పేద ప్రజలకు ఇల్ల స్థలాలు కావాలని ఐక్య పోరాట వేధిక ఆద్వర్యంలో వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఏదుట సిఐటియు అధ్యక్షుడు సాగర్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజా సంఘాలు, సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఆవాజ్, పిఎన్ఎం, సంఘాలు వ్యవసాయక కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య, సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8సంవత్సరాలు అవుతున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని 58జివో ప్రకారం అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు కట్టిచ్చి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రేటర్‌లో ప్రభుత్వ బూముల్లో పేదలు వేసుకుని నివసిస్తున్న వారిక డబుల్ బెడ్‌రూమ్స్ కట్టించా ఇవ్వాలని వేలాదిగా ధరకాస్తులు చేసుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం మున్సిపల్ కార్పోరేషన్ అసిస్టెంట్ కమీషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్, సాంబమూర్తి, ఎండి బషీర్, దుర్గయ్య, సింగారపు బాబు, ఇనుముల శ్రీనివాస్, ఎండి మహబూబ్ పాషా, ఉసిల్ల కుమార్, భవాని, ప్రత్యూష, జ్యోతి, సంగీత, నల్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భాద్యత ప్రతి ఒక్కరూ పాటించాలి

### అనాదాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం

### బిఎన్ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు చిలవేరు రాజేందర్



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 03:**

ప్రతి ఒక్కరూ మానవతా దృకృదంతో సామాజిక భాద్యతతో వ్యవహరిస్తే సామాజిక బంధాలు ధృడ పడుతాయని వరంగల్ జిల్లా బిఎన్ఆర్‌కెఎస్ అధ్యక్షుడు చిలవేరు రాజేందర్ అన్నారు. నగరంలోని కాశిబుగ్గ సొసైటీ కాలనీలో ఉన్న మధర్ తెరెసా అనాద ఆశ్రమంలోని వయోవద్దులకు సతీ సమేతంగా కుటుంబంతో కలిసి మూడు రోజలు పాటు వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వృత్తి రీత్య సమాజంలో ఇంచుమించు అందరం ఏదో ఒక పనిలో బిజీబిజీగా జీవితాన్ని గడుపుతామని అన్నారు. అనాదలకు వృధ్ధులకు ఆలనా పాలనా చూసే వారు ఉండరని అలాంటి వారికోసం ప్రతి ఒక్కరూ పెద్ద మనుసు చేసుకుని ఏదో ఒక జన్మదినం లేదా వివాహా వేడుకలు సిల్వర్ జూబ్లీలాంటి వేడుకలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి వారి మధ్య నిర్వహించుకుని వారికి తోచిన మేరకు ఆర్ధికంగా సహాయ సహాకారాలు అందిస్తే భాధితులకు భాధ్యులకు చేయూతగా ఉంటుందని అన్నారు. ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు తోచిన మేరకు సహాయం చేస్తే నలుగురికి కడుపు నింపిన వారం అవుతామని మనకు ఆత్మ సంత్రుప్తి కలుగుతుందని అన్నారు. తనూ ఎప్పుడూ తనకు కలిగిన దానిలో నలుగురికి చేయూతను ఇవ్వాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమం చేస్తానని అదే పద్దతి తన కుటుంబ సభ్యులకు అలవాటు చేశానని ఈ సంధర్భంగా తెలిపారు.

## బల్మూరి మాటలు అదుపులో పెట్టుకో..

### ..బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి

**కమలాపూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 03:**



ఇటీవల రాష్ట్ర ఎన్.ఎస్.వి.ఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ బిజెపిపై చేసిన అసత్య ఆరోపనలను చేయడం సరైన పద్దతి కాదని బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత లెల 31న మండల కేంద్రంలో మంత్రి కెటిఆర్ పర్యటన నిమిత్తం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన సమావేశంలో మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళీశాల కోసం కెటాయించిన నిదుల్లో బిజెపి నాయకులకు భాగం ఉందని మాట్లాడిన బల్మూరి వెంకట్ నిరాదారమైన మాటలు మాట్లాడడం అవివేకం అన్నారు. కెసిఆర్ పర్యటనలో బిజెపి నాయకులను అరెస్టు చేసి కేసులు పెట్టారని అదే కాంగ్రెస్ నాయకులను మాత్రం భైండోవర్ చేశారని ఎవరికి సంభందాలు ఉన్నాయో అర్థం అవుతుందని అన్నారు. రాజకీయంగా లీడర్ కావాలంటే ప్రజ సమస్యలపై పోరాటాలు చేయాలని ఇలా చిల్లరగా ఎమ్మెల్యేలపై ఆరోపనలు చేస్తే ప్రజల్లో చేలకన అవుతారని హితువు పలాకారు. కేంద్ర ప్రభుత్వ ఇప్పటి వరకు రెండ్లు సార్లు పెట్రోల్ డీజల్‌పై వ్యాట్ తగ్గించిందని అదే తెంలంగాణ ప్రబుత్వం ఇప్పటి వరకు ఒక్కసారి కూడి తగ్గించ లేదని అన్నరు.

# మేడారంలో క్లీన్ అండ్ గ్రీన్

## చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా రోడ్లు

## జాతర పరిసరాల్లో 200ల మంది కూలీలతో పారిశుద్ధ్య పనులు

## డీపీవో, ఎంపీవో వెమ్మటుండి పనులను పర్యవేక్షిస్తున్నారు

## జాతర అంతా పారిశుద్ధ్యం లేకుండా ముమ్మరంగా పనులు

## పనులను పరిశీలించి అభినందించిన ఐటిడిఏ పీవో

**తాడ్వాయి, ప్రభాతవార్త :**
మేడారంలో రోడ్లన్ని చెత్తా చెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కూలీలను ఏర్పాటు చేసి పనులు చేపట్టడంతో రోడ్లన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మారాయి. అంతేకాకుండా డీపీవో వెంకయ్య, ఆరుగురు ఎంపీవోలు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. జాతర ప్రారంభం అయిన నాటి నుండి ఇప్పటి వరకు కూడా జాతర పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి ముందంజలో ఉన్నారు. 200ల మంది కూలీలను ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శులను ఏరియాల వారీగా ఏర్పాటు చేశారు. ఆ పనులను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు డీపీవోకు నివేదికను అందజేస్తున్నారు. ఐటిడిఏ పీవో మేడారాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు బాగున్నాయని, రెడ్డిగూడెం, జంపంగవాయి, గద్దెల ప్రాంతం, ఆర్టీసీ వై.జంక్షన్, కొత్తూరు ఏరియా, చిలకలగుట్ట ప్రాంతాలన్ని రోడ్లు శుభ్రంగా ఉన్నాయని, భక్తులను అడిగితే మినీ జాతరకు పారిశుద్ధ్య పనులు చాలా చక్కగా చేపట్టాన్నారని సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సారి పనులను మాత్రం చురుగ్గా సాగాయని ఐటిడిఏ పీవో అంకిత్, పంచాయతీ శాఖ అధికారులను, సిబ్బందిని అభినందించారు. అంతేకాకుండా వీరి సేవలు ఎల్లవేళలా అందిస్తున్నందున అందరం కలిసి వీళ్ళకు రుణపడి ఉంటామన్నారు.





# పుట్టింట పండుగ

**తాడ్వాయి, ప్రభాతవార్త :**
ఆదిపరాశక్తి కోట్లాది మంది భక్తులకు వరాలిచ్చే సమ్మక్క తల్లి పుట్టింట బయ్యక్కపేటలో పండుగ ప్రారంభమైంది. గుడిని శుద్ది చేసి పసుపు, కుంకుమలు పెట్టి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రధానపూజారి చందా పరమయ్య ఆధ్వర్యంలో చందా రఘుపతి, గోపాల్‌రావు, కళ్యాణ్‌రావు, భూషణం, గోపాలకృష్ణ గుడిలో పూజలను నిర్వహించారు. డోలు వాయిద్యాలతో దేవుడి గుట్టకు వెళ్ళి వనాన్ని తీసుకుని గుడికి చేరారు. సమ్మక్క దేవత పుట్టింట బయ్యక్కపేటలో అయినందున చందా వంశస్తుల ఇంట్లో జన్మించింది. సమ్మక్క పుట్టుక ఇక్కడే అయినందున చందా వంశస్తులే ప్రధాన పూజారులు అయినందున పండుగను ఇక్కడనే నిర్వహించేది. కానీ 1939కు ముందుగానే నిజాం పరిపాలకులు సమ్మక్క దేవత బయ్యక్కపేటలో కొలువుదీరిందని జగమెరిగిన సత్యం వస్తుంది. దేశమంతా తెలిసే విషయంగా ప్రజల్లో మెదులుతుంది. ఆ కాలంలో సమ్మక్క పండుగను చేయాలంటే ఆర్థిక స్తోమత లేక చందా వంశస్తులు, దేవతను సిద్దబోయిన వంశస్తులకు వదిలారు. అప్పటి నుండి మేడారంలోని నిజాం కాలంలో రాజు చేయాలని అనుమతించినట్లు పెద్దలు అనుకుంటున్నారు.

### -గద్దెకు చేరిన సమ్మక్క దేవత

దేవుడి గుడి నుండి వనాన్ని ప్రధాన పూజారి ఇంట్లోకి చేర్చారు. ప్రత్యేక పూజల అనంతరం సమ్మక్క దేవతను డోలు వాయిద్యాలతో గద్దెపైకి ప్రతిష్ట చేశారు. ఆ రోజంతా పూజారులు ఉపవాస దీక్షలను చేస్తారు. రాత్రి ఏడున్నర గంటలకు ఊరేగింపుగా చేసి గద్దెపై ప్రతిష్ట చేశారు. రాత్రంగా జాగారం చేసి దేవత కొలువుల్లో ఉన్నారు. భూపాలపల్లి, అజాంనగర్, దూదేకులపల్లి, కరీంనగర్ ఈ ఏరియాల నుండి వేలాదిమంది భక్తులు బయ్యక్కపేటకు చేరుకుని సమ్మక్క దేవతకు మొక్కులు సమర్పించారు. శుక్రవారం మొక్కులు ఇస్తే కోరిన భక్తులకు వరాలిస్తుందని భక్తులకు నమ్మకంగా ఉంటుంది. బయ్యక్కపేట అంతా సందడిగా ఉంది. అదేవిధంగా గంగలో స్నానం చేసిన పూజారులు అడేరాలు (దేవుడి కుండలు)లను తీసుకుని గ్రామానికి చేరుకుని ప్రధాన పూజారి ఇంటో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అక్కడి నుండి అడేరాలతో బయలుదేరి గుడికి చేరుకున్నారు. గుడి నుండి రాత్రి 8 గంటలకు సమ్మక్క దేవతను గద్దెలపై ప్రతిష్ట చేశారు. బయ్యక్కపేటకు చేరుకున్న భక్తులంతా సమ్మక్క దేవతకు మొక్కులను సమర్పించారు.

# ట్రేడ్ లైసెన్స్ సర్వే వేగవంతంగా పూర్తి చేయండి

## జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్య

## ట్రేడ్ లైసెన్స్, శానిటేషన్, స్వచ్ఛ సర్వేక్షన్‌పై అధికారులతో సర్వే



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
వ్యాపార సముదాయాల ట్రేడ్ లైసెన్స్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రేడ్ లైసెన్స్ సర్వే, శానిటేషన్, స్వచ్ఛ సర్వేక్షన్ 2023, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై సర్కిళ్ల వారిగా సమీక్షించి సమర్థంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యూఎంసీ పరిధిలో దాదాపు 40వేల కమర్షియల్ దుకాణాల సర్వే చేయల్సి ఉండగా ఇప్పటివరకు 50% పూర్తి చేయడం జరిగిందని, వారం రోజుల్లోగా సర్వే లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్స్ ఉన్న దుకాణాలకు తిరిగి కొలతలు తీసుకోవడంతో పాటు కొత్త దుకాణాల సర్వే చేయాలన్నారు. పది రోజుల తర్వాత ఏదైనా కమర్షియల్ దుకాణం ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఉంటే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో వరంగల్ మహానగరాన్ని అగ్రగామిగా నిలుపుటకు అంకితభావంతో కృషి చేయడంతో పాటు వాటికి పారామీటర్ల లక్ష్యాన్ని మొత్తం పూర్తిచేయాలన్నారు. మహానగరంలో పారిశుధ్య వ్యవస్థ పటిష్టంగా జరగాలని ఎలాంటి లోపాలుంటే ఉపేక్షించేది లేదని, సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ జవాన్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్హెలు జవాన్లు సిబ్బంది అందరు ఏకరూప దుస్తులు ధరించి విధులు నిర్వర్తించాలని ఎస్హెలు రోజు క్షేత్రస్థాయిలో చురుకుగా పాల్గొంటూ ప్రధాన, అంతర్గత రహదారులు స్వీపింగ్ మిషన్ల, సిబ్బంది ద్వారా ఊడ్చడం, మురుగు కాలువలను శుభ్రం చేయడం మొదలగు పరిశుభ్ర పనులు సక్రమంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఉప కమీషనర్లు ప్రతి రోజు వారి పరిధిలో క్షేత్రస్థాయిలో పారిశుధ్యాన్ని పర్యవేక్షించాలని నివేదించాలన్నారు. బల్దియాలో అన్ని శానిటేషన్ వాహనాలకు జీపీఎస్ అనుసంధానం చేసి నిర్దేశించిన ప్రాంతాలకు ఆటోలు వెళ్లాలని సూచించారు. ప్రస్తుతం ద్వితీయ స్టేషన్‌లో పోతానగర్, బాలసముద్రంలో నిర్వహించబడతున్నాయన్నారు. డీజిల్ పొదుపు వాహనాల ఎక్కువ ట్రిప్పులు వేయుటకు గాను 6 గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల, 6 వాహనాల పార్కింగ్ ప్రాంతాలను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. మహానగర వ్యాప్తంగా ఎలాంటి అనధికార ఫెక్సీలు ప్రదర్శించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రదర్శించిన వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్రతి స్వచ్ఛ్ ఆటో మైక్ సక్రమంగా పనిచేయడంతోపాటు స్వచ్ఛత, పన్నుట్రేడ్ లైసెన్స్ చెల్లింపుల ప్రచారం చేస్తూ నగర వాసుల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఈ సమీక్షలో సీఎం హెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ ఉప కమీషనర్లు అనిస్‌ఉర్ రషీద్, జోనా, శ్రీనివాస్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఐటీ మేనేజర్ రమేష్ సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ గోడౌన్ తనిఖీచేసిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ ఈవీఎంలను భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఈఆర్ఓస్ సిహెచ్.మధుమోహన్, కృష్ణవేణి, ఎన్నికల పర్యవేక్షకులు పి.శ్రీనివాస్, జనగామ తహసీల్దార్ రవీందర్‌తో కలిసి శుక్రవారం తనిఖీచేశారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వ సూచనల మేరకు నెలవారి సాధారణ తనిఖీల్లో భాగంగా ఈరోజు ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌లో పోలీసుభద్రత, సీసీకెమెరాలు, లైటింగ్, కావాల్సిన ఇతర రక్షణ సదుపాయాలు తదితర విషయాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని ఆయన తెలిపారు.

# రాష్ట్ర యువజన పార్లమెంట్‌కు వాగ్దేవి విద్యార్థి

**మామునూర్ ప్రబాతవార్త ఫిబ్రవరి 03:**



వరంగల్ జిల్లా బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటరి కందికొండ సాహితి కేంద్ర క్రీడల యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో జరిగిన జాతీయ యువజన ఉత్సవాల్లో బాగంగా నిర్వహించిన జాతీయ ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర యువజన పార్లమెంట్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రకాశ్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిస్తే దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో ప్రసంగించే అరుదైన అవకాశం లబిస్తుందని అన్నారు. ఈ సంధర్భంగా కందికొండ సాహితిని కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రకాశ్, డీన్ ఆప్ అడ్మినిస్ట్రేషన్ డా.శశిధర్, ఎప్ఎస్ఎస్ అధికారి డా.అహ్మద్ పలువురు అభినందించారు.

# పోదల చాటున ట్రాన్స్‌ఫార్మర్ ఆదమరిస్తే ఇక అంతే



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 03:**
మండలంలోని సూరారం గ్రామంలో రోడ్డుని ఆనుకుని ప్రభుత్వ పాఠశాల ప్రహారీ గోడ సమీపంలో ప్రవాదకరంగా ట్రాన్స్‌ఫారం పోంచి ఉన్నా ఎవరూ పట్టించు కోవడం లేదని గ్రామస్థులు అరోపిస్తున్నారు. కనీసం ప్రమాదపు సూచికలు కూడా కరెంటు అధికారులు ఏర్పాటు చేయక పోవడం అదికారుల నిర్లక్ష్యానికి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ పిల్లలు వచ్చిపోయే క్రమంలో జరగరానిది ఏమైనా జరిగితే ఎవరు భాద్యులు అని వెంటనే గ్రామ శాఖ కరెంటు అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.